విశ్వ భాషలందు తెలుగు మిన్న

# వె
# తె లు గు
# గు



రచయిత : ధన్వంతరి M.Sc

(Degree College Lecturer)



www.ravanabrahmadravidabrahmanasangham.org





విశ్వ భాషలందు తెలుగు మిన్న

# వె
# తె లు గు
# గు


<u>రచయిత</u>

**ధన్వంతరి** M.Sc

రావణబ్రహ్మ ద్రావిడ బ్రాహ్మణ సంఘం సభ్యుడు

శ్రీకాకుళం జిల్లా



<u>ప్రచురించిన వారు</u>

**రావణబ్రహ్మ ద్రావిడ బ్రాహ్మణ సంఘం**

(Regd.No.: 309/2015)

త్రైత శకము–38 ప్రథమ ముద్రణ : అక్టోబర్ –2016

ప్రతులు : 1000 **వెల : 50 /-**

## 2 యోగీశ్వరుల వారి సంచలనాత్మక త్రిమత ఆధ్యాత్మిక రచనలు

### "ఇందూ జ్ఞానవేదిక" ప్రచురణలు

01) త్రైత సిద్ధాంత భగవద్గీత.
02) ఆధ్యాత్మిక ప్రశ్నలు-జవాబులు.
03) ధర్మము-అధర్మము.
04) ఇందుత్వమును కాపాడుదాం.
05) యజ్ఞములు (నిజమా-అబద్ధమా?).
06) దయ్యాల-భూతాల యదార్థసంఘటనలు.
07) సత్యాన్వేషి కథ.
08) మంత్రము-మహిమ (నిజమా-అబద్ధమా?).
09) శ్రీకృష్ణుడు దేవుడా! భగవంతుడా!!
10) గీతా పరిచయము (తె/ఇ).
11) కలియుగము (ఎప్పటికీ యుగాంతము కాదు).
12) జనన మరణ సిద్ధాంతము.
13) మరణ రహస్యము.
14) పునర్జన్మ రహస్యము.
15) త్రైతాకార రహస్యము (త్రైతాకార బెర్ముడా).
16) కథల జ్ఞానము.
17) సామెతల జ్ఞానము.
18) పొడుపు కథల జ్ఞానము.
19) తత్త్వముల జ్ఞానము.
20) తిట్ల జ్ఞానము-దీవెనల అజ్ఞానము.
21) గీతం-గీత (పాటల జ్ఞానము).
22) తత్త్వార్థ బొమ్మల జ్ఞానము.
23) దేవాలయ రహస్యములు (తె/ఇ/క).
24) ఇందూ సాంప్రదాయములు.
25) మన పండుగలు (ఎలా చేయాలో తెలుసా?).
26) జ్యోతిష్యశాస్త్రము (శాస్త్రమా-అశాస్త్రమా?).
27) తల్లి తండ్రి.
28) గురు ప్రార్థనామంజరి.
29) త్రైతారాధన.
30) సమాధి.
31) ప్రబోధ.
32) సుబోధ.
33) ప్రసిద్ధి బోధ.
34) సుప్రసిద్ధి బోధ.
35) సిలువ దేవుడా?
36) దేవుని గుర్తు-963.
37) మతము-పథము.
38) ఇందువు క్రైస్తవుడా?
39) ఆత్మలింగార్థము.
40) నాస్తికులు-ఆస్తికులు.
41) గుత్తా.
42) ప్రబోధ తరంగాలు.
43) త్రైత సిద్ధాంతము.
44) రూపము మారిన గీత.
45) ద్రావిడ బ్రాహ్మణ.
46) తీర్పు.
47) కర్మ పత్రము.
48) ప్రవక్తలు ఎవరు?
49) ధర్మశాస్త్రము ఏది?
50) వార్తకుడు-వర్తకుడు.
51) దేవుని చిహ్నము.
52) ఏది నిజమైన జ్ఞానము?
53) నిగూఢ తత్త్వార్థ బోధిని.
54) ప్రబోధానందం నాటికలు.
55) మత మార్పిడి దైవద్రోహము.
56) మతాతీత దేవుని మార్గము.
57) హేతువాదము-ప్రతివాదము.
58) నీకు నా లేఖ.
59) జీహాద్ అంటే యుద్ధమా?
60) త్రైతశక పంచాంగము.

61) త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక ఘంటు.
62) దేవుని జ్ఞానము కబ్జా అయ్యింది.
63) అజ్ఞానములో ఉగ్రవాద బీజాలు.
64) మరణము తర్వాత జీవితము.
65) ఏ మతములో ఎంత మతద్వేషము?
66) హిందూ మతములో సిద్ధాంతకర్తలు.
67) మూడు గ్రంథములు, ఇద్దరు గురువులు.
68) ప్రతిమ × విగ్రహ-దైవము × దైయ్యము.
69) స్వర్గము ఇంద్రలోకమా!-నరకము యమరాజ్యమా!!
70) ఒక మాట మూడు గ్రంథములు.
71) లు అంటే ఏమిటి? (తెలుగు)
72) ఆదిత్య.
73) చెట్టుముందా! విత్తుముందా?
74) ఒక్కడే ఇద్దరు.
75) ఏసు చనిపోయాడా? చంపబడ్డాడా?
76) దేవుని రాకకు ఇది సమయము కాదా!
77) సాయిబాబా దేవుడా! కాదా?
78) విశ్వ విద్యాలయము
79) కృష్ణ మూస (శ్రీకృష్ణ మరణము తర్వాత జీవితము)
80) గీటురాయి
81) మూడు దైవ గ్రంథములు-మూడు ప్రథమ వాక్యములు
82) హేతువాద ప్రశ్నలు-సత్యవాద జవాబులు
83) భావము-భాష
84) దైవగ్రంథములలో సత్యాసత్య విచక్షణ
85) అంతిమ దైవగ్రంథము ఎలా పుట్టింది?
**86) ప్రథమ దైవగ్రంథము భగవద్గీత.**
**87) మధ్యమ దైవగ్రంథములో జ్ఞానవాక్యములు.**
**88) అంతిమ దైవగ్రంథములో జ్ఞానవాక్యములు.**
**89) అంతిమ దైవగ్రంథములో జ్ఞానవాక్యములు (రెండవ భాగము)**

## 4 ఇతర సంఘముల ప్రచురణలు

### ఖుదా ఇస్లామిక్ స్పిరిచ్యువల్ సొసైటీ

1. అంతిమ దైవగ్రంథములో జ్ఞానవాక్యములు. 2. ఖుర్ఆన్‌లో ఆణిముత్యాలు.
3. అంతిమ దైవగ్రంథములో అర్థాలు-అపార్థాలు. 4. జకాత్ (ఆర్థిక సేవ).
5. అంతిమ దైవగ్రంథములో జ్ఞాన రత్నాలు. 6. షరియతా-జ్ఞానమా.
7. అజ్ఞానములో ఉగ్రవాద బీజాలు. 8. ఖుదా-అల్లాహ్. 9. రెక్కల గుజ్జము.
10. చంద్రుడు-నక్షత్రము.

### సువార్త క్రైస్తవ సంఘం

1. సువార్త బైబిలు. 2. దేవుని మార్గము-మన ప్రయాణము.
3. మత్తయి సువార్త మర్మాలు. 4. మతాలన్నిటికి ప్రాథమిక జ్ఞానము.
5. మత ధిక్కారము కాదు-సత్యగ్రాహితము. 6. పాప క్షమాపణ ఎలా కలదు?
7. ముందు చూపు.

### రావణ బ్రహ్మ ద్రావిడ బ్రాహ్మణ సంఘం

1. త్రైత సిద్ధాంత పరిశీలన
2. త్రైత సిద్ధాంతం సూపర్ సైన్స్
3. కాలజ్ఞానములో ఆనంద గురువు.
4. అంతర్ ధన శతకము (జ్ఞాన ధన శతకము)
5. బెర్ముడా ట్రయాంగిల్-సైంటిస్ట్‌లకు సవాల్
6. ట్విన్ టవర్స్ (9/11) ట్రూత్
7. తెలుగు-వెలుగు

### ద్రావిడ శ్రేష్ఠి సంఘం

1. సంఖ్య లో అంఖ్య

*DVD'S*

01. సంతకము.
02. సాంప్రదాయము.
03. త్రైతశకము.
04. కోడిపుంజు-పాదరసము.
05. యుగము-యోగము.
06. నైజం-సహజం.
07. ఆత్మకు వెంట్రుక గుర్తు.
08. పైత్యం-సైత్యం.
09. శైవము-వైష్ణవము.
10. ఇందూ మహాసముద్రము.
11. సృష్ఠి-సృష్ఠికర్త.
12. కాయ-పండు-కాయ.
13. జ్ఞానము-విజ్ఞానము.
14. వార-మాస-వత్సర.
15. సేకూవలి-కూలిసేవా.
16. ధర్మము-అధర్మము.
17. ఏక్‌నిరంజన్-అలక్‌నిరంజన్.
18. గురువులేని విద్య గ్రుడ్డివిద్య.
19. బట్టతల.
20. భగవంతుడు.
21. ద్రావిడులు-ఆర్యులు.
22. ప్రభువు-ప్రభుత్వం.
23. భూతం-మహాభూతం.
24. ప్రభు-ప్రజ.
25. యాదవ్.
26. పుస్తకము-గ్రంథము.
27. వెలుగుబంటు.
28. ప్రకృతి-వికృతి.
29. మాట-మందు.
30. ఏకత-ఏకాగ్రత.
31. హరికాలు-హరచేయి.
32. పుట్టగోసి-మొలత్రాడు.
33. 1 2 3 గురుపౌర్ణమి.
34. చమత్కార ఆత్మ.
35. క్షమించరాని పాపము.
36. మాయకుడు-అమాయకుడు.
37. మరణము-శరీరము.
38. ఎదమీదముద్ర-తల్లి తండ్రి గుర్తు.
39. ద్వితీయుడు-అద్వితీయుడు.
40. బయటి సమాజం - లోపలి సమాజం.
41. సేవా శాతము.
42. ప్రపంచ శ్రద్ధ-పరమాత్మ శ్రద్ధ.
43. శ్రీకృష్ణాష్టమి.
44. దేవుని జ్ఞానము-మాయ మహత్యము
45. తల్లి తండ్రి.
46. తల్లి తండ్రి-గురువు దైవము.
47. సమాధి.
48. మతము-పథము.
49. కలియుగము.
50. దివ్యఖురాన్-హదీసు.
51. పుట్టుట-గిట్టుట.
52. తల్లి.
53. గోరు-గురు.
54. కర్మ మర్మము.
55. ఆత్మ.
56. తాత.
57. గురుపౌర్ణమి.
58. ఇందువు-హిందువు.
59. శ్రీకృష్ణజన్మ మధుర.
60. ఆత్మపని.

DVD'S

61. కర్మ లేని కృష్ణుడు-
కర్మ ఉన్న కృష్ణుడు.
62. త్రైత సిద్ధాంతము.
63. సహజ మరణం-
తాత్కాలిక మరణం.
64. స్త్రీ-పు / లింగము.
65. దేశం మోసం-దేహం మోహం.
66. యోగీశ్వరుల జన్మదిన సందేశము.
67. జీర్ణ+ఆశయము.
68. మేఘం ఒకభూతం-
రోగం ఒకభూతం.
69. దేవునికి మతమున్నదా?
70. ఇచ్ఛాధీన కార్యములు-
అనిచ్ఛాధీన కార్యములు.
71. ఏది ధర్మము?
72. అధర్మ ఆరాధనలు.
73. మూడు పుట్టుకలు-రెండు జాగాలు.
74. పుట్టినరోజు ఎవ్వరికీ రాదు.
75. నిదర్శ - నిరూప.
76. నటించే ఆత్మ.
77. సంచిత కర్మ.
78. గురువు ఎవరు?
79. శ్రీకృష్ణుడు ఎవరు?
80. సుఖము-ఆనందము.
81. టక్కుటమారా, ఇంద్రజాల
మహేంద్రజాల, గజకర్ణ, గోకర్ణ.
82. భయం.
83. దశ-దిశలు.
84. ఆడించే ఆత్మ.
85. స్వార్థ రాజకీయం (స్వ+అర్థ రాజకీయం)
86. మూడు నిర్మాణాలు-ఒక పరిశుభ్రత.
87. ఏది శాస్త్రము?
88. తెలుగులో మూడు-ఆరు-తొమ్మిది.
89. 6-3=6.
90. గుర్తింపబడనివాడు గురువు.
91. జ్ఞానము దగ్గర జాగ్రత్త!
92. చంద్రాకారము (బట్టతల).
93. మతములలో పవిత్రయుద్ధము.
94. మూడు గ్రంథములు.
95. ఏడు ఆకాశములు.
96. దైవగ్రంథము
97. జ్ఞానము కబ్జా అయ్యింది!
98. భక్తి-భయము.
99. జ్ఞానశక్తి.
100. కాలజ్ఞాన వాక్యములు.
101. అర్థము-అపార్థము.
102. తోలేవాడు.
103. గురు చిహ్నం.
104. భక్తి-శ్రద్ధలు.
105. దేవుడు ఇద్దరా! ఒక్కరా!!
106. పురుషోత్తమ.
107. మతద్వేషము.
108. నీ వెనుక వాడు.
109. గ్రంథము - బోధ.
110. ఆట - దోబూచులాట.
111. ప్రజలు - మానవులు.
112. ఆస్తి - దోస్తి.
113. దంతము-అంతము.
114. మాయ మర్మము- ఆత్మ ధర్మము
115. శ్రీకృష్ణుడు
చనిపోయాడా? చంపబడ్డాడా?
116. అంతిమ గ్రంథములో
ప్రథమ వాక్యములు.
117. అదురు-బెదురు.
118. ఆధ్యాత్మిక ప్రశ్నలు - జవాబులు.

## ఇందూ జ్ఞానవేదిక ఆధ్యాత్మిక ప్రచురణలు లభించు చిరునామా



### ప్రబోధాశ్రమము (శ్రీకృష్ణమందిరము)

చిన్నపొడమల (గ్రా), తాడిపత్రి (మం), అనంతపురం (జిల్లా) A.P.
Cell : 98665 12667, 99516 75081, 94903 63038.

**ఇందూ జ్ఞానవేదిక శాఖ**
అనంతపురము టౌన్, A.P.
Cell : 97059 59390, 99855 80099

**కె.లక్ష్మీనారాయణాచారి** (ప్రెసిడెంట్)
ధర్మవరం, అనంతపురం (జిల్లా),
Cell : 94405 56968, 92900 12413, 94406 01136

**టి. సూర్యనారాయణ** (సూర్య మీ సేవా)
పామిడి, గుత్తిరోడ్, అనంతపురం జిల్లా
Cell : 9885250967

**ఇందూ ధరణి జనరల్ స్టోర్స్**
(పి. శివరామ్ ప్రసాద్)
పామిడి, గుత్తిరోడ్, అనంతపురం జిల్లా
Cell : 9030057963, 9063504963

**బి. ఆదిశేషయ్య** (టీచర్) (ప్రెసిడెంట్)
గుత్తి, అనంతపురం జిల్లా
Cell : 9491362448, 7382986963.

**పి. ఆదినారాయణ** (ప్ర.సభ్యుడు)
ముద్దిరెడ్డి పల్లి (గ్రా॥), అనంతపురం (జిల్లా).
Cell : 9440745800, 7259851861.

**ఎ. నాగేంద్ర** (ప్రెసిడెంట్)
క్రొత్త చెరువు (గ్రా,మం)
అనంతపురం జిల్లా. Cell:9493622669
9959316410, 9949995090.

**పి. నాగయ్య** (ప్ర.సభ్యుడు)
వీకర్ సెక్షన్ కాలనీ, కర్నూలు టౌన్
Cell : 9440244598, 9849303902

**ఇందూ జ్ఞానవేదిక** (Head Office)
చైతన్యపురి, దిల్‌సుఖ్‌నగర్,
హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం,
Cell:94910 40963, 90329 63963, 98485 90172.

**కె.వెంకటేశ్వర్లు** (ప్ర.సభ్యుడు)
నందికొట్కూరు, కర్నూలు జిల్లా
Cell : 9440047256, 9701956599

**కె.అశోక్‌బాబు** (టీచర్) (ప్రెసిడెంట్)
రామాపురం (గ్రా), వి.కోట (మం).
చిత్తూరు జిల్లా. Cell : 9440305700

**వి. రామక్రిష్ణన్** (వైస్ ప్రెసిడెంట్)
కుప్పం, చిత్తూరు జిల్లా. Cell : 96527 55110

**డి. బాలాజీ** (వైస్ ప్రెసిడెంట్)
బంగారు పాళ్యం (గ్రా), చిత్తూరు జిల్లా.
Cell : 9985483241, 7396077408.

**బాలం లక్ష్మీనరసింహులు** (ప్రెసిడెంట్)
మదనపల్లి, చిత్తూరు జిల్లా.
Cell : 9440825533, 8519938999.

**టి.వి. రమణ** (ప్రెసిడెంట్)
ముదిగుబ్బ (గ్రా) అనంతపురం జిల్లా
Cell : 9440980036, 07406039453.

**చెన్న ఆంజనేయులు** (కరెస్పాండెంట్)
జ్ఞానోదయ హైస్కూల్, ఇటిక్యాల,
రాయికల్ మం॥, కరీంనగర్ (జిల్లా)
Cell : 95507 97782, 95538 30871

## ఇందూ జ్ఞానవేదిక ఆధ్యాత్మిక ప్రచురణలు లభించు చిరునామా



**P.M.H నాయుడు**
కొలిమిగుండ్ల , కర్నూలు (జిల్లా)
Cell : 9440490963

**P. రామకృష్ణారెడ్డి**
కొలిమిగుండ్ల , కర్నూలు (జిల్లా)
Cell : 9666202963

**శ్రీ ప్రబోధ క్లీనిక్**
**U. జనార్ధన్** (R.M.P)
ఆటోనగర్, బస్‌స్టాండు రోడ్
కోయిలకుంట్ల (మం), కర్నూలు (జిల్లా)
Cell : 9491851911

**డా॥యం. వెంకటేశ్వర రావు** (ప్రెసిడెంట్) MD (acu)
శాంతినగర్, నెల్లూరు జిల్లా.
Cell : 9440615064, 9246770277.

**అనమల మహేశ్వర్** (ప్రెసిడెంట్)
చవటపాల్యం (గ్రా), గూడూరు, నెల్లూరు జిల్లా.
Cell : 9494631664, 9490809181, 8106065300.

**రౌతు శ్రీనివాసరావు** (ప్రెసిడెంట్)
ఏటుకూరు రోడ్, దర్గామాన్యం,
గుంటూరు జిల్లా.
Cell : 9948014366, 9052870853

**ఘడియం. పెద్దరెడ్డి** (ప్ర.సభ్యుడు)
నరసరావుపేట, గుంటూరు జిల్లా
Cell : 9989204097, 9849555738

**నర్రా శ్రీనివాస్ రెడ్డి**
కంభం (మం), ప్రకాశం జిల్లా.
Cell :9849883261, 8142853311, 8187084516

**తలారి గంగాధర్**
గుడిపాటి గడ్డ, నంద్యాల టౌన్
Cell: 9491846282, 7671963963

**Y. రవిశేఖర్ రెడ్డి**
పెద్దకొట్టాల (గ్రా), నంద్యాల (మం)
కర్నూలు (జిల్లా)
Cell : 9440420240, 9885385215

**టి. ఉదయకుమార్** (ప్రెసిడెంట్)
భీమవరం వన్‌టౌన్, పశ్చిమ.గో.జిల్లా
Cell : 99482 75984, 73864 33834.

**ఇందూ జ్ఞానవేదిక శాఖ**
విశాఖపట్టణము, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.
Cell : 76749 79663, 94400 42763,
89777 13666, 92478 26253.

**ఎన్.బి. నాయక్** (ప్ర.సభ్యుడు)
పెదమడక, అగనంపూడి,
విశాఖపట్నం (జిల్లా), Cell : 73964 92239,
92483 15309, 73862 12589.

**వి.సి.వర్మ (గురూజీ) ఆనందాశ్రమము**
మజ్జివలస (గ్రా, పోస్టు),
భీమిలి (మం), విశాఖపట్నం (జిల్లా).
Cell : 94415 67394, 9502 172711.

**వి. శంకర రావు** (టీచర్) (ప్రెసిడెంట్)
అశోక్‌నగర్, విజయనగరము (జిల్లా).
Cell : 9703534224, 9491785963.

**తులసీ రావు**
Opp. T.T.D కళ్యాణమండపం,
విజయనగరము (జిల్లా).
Cell : 9441878096, 9030089206.

**యస్. అనిల్‌కుమార్**
కాకినాడ టౌన్, తూర్పు గోదావరి జిల్లా
Cell:9866195252,
9640526520, 7396038888

**బండారు సత్యనారాయణ**
మామిడి కుదురు (మం),
తూ.గోదావరి జిల్లా, Cell:95535 07141,
84669 20419, 94902 95577

**ఎన్.వి. రామకృష్ణ** (ప్ర.సభ్యుడు)
బొద్దాం (గ్రా), రాజాం (మం),
శ్రీకాకుళం (జిల్లా).
Cell : 9494248963, 9959779187.

**ఇందూ జ్ఞానవేదిక శాఖ**
మల్లిగాం (గ్రా), కొత్తపేట్ (పో),
రాయగడ (జి), ఒడిశా (రాష్ట్రం)
09437527499, 09437527470, 09437975781

**షఫీ షేక్** (Vice President, K.I.S.S)
చెన్నై, తమిళనాడు రాష్ట్రం.
Ph:09445554354.

**షేక్ ఇబ్రహీం** (K.I.S.S Member)
కర్నూల్ టౌన్, ఆం.ప్ర. Ph:70950 08369

**యం. అల్లీపీర్** (K.I.S.S Member)
మడకశిరా, అనంతపురం జిల్లా, ఆం.ప్ర.
Cell : 89780 58081

**షేక్ అమీర్ అలీ** (President, K.I.S.S)
నల్గొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం.
Cell : 9505989898, 9505768181

**యం. జైరాంనాయక్**
పద్మావతి కాలనీ, మహబూబ్‌నగర్ టౌన్.
Cell :70321 74830, 90009 16419

**ఇందూ జ్ఞానవేదిక శాఖ**
కొత్తకోట, మహబూబ్‌నగర్ (జిల్లా).
Cell : 87905 58815, 9440655409, 9701261165

**యం. మురళి** (Cell : 97057 16469)
జడ్చర్ల, మహబూబ్‌నగర్ జిల్లా.

**జి. సాయిశంకర్ శ్రేష్ఠి** (టీచర్)
అచ్చంపేట, మహబూబ్ నగర్ (జి)
Cell : 9948947630, 9640717574

**పోటు వెంకటేశ్వర్లు (గురూజీ)** (ప్రెసిడెంట్)
హుజూర్‌నగర్, నల్గొండ జిల్లా.
Cell : 9848574803, 9866423853.

**బి. దేవేందర్**
భువనగిరి టౌన్, నల్గొండ జిల్లా.
Cell:7680065963, 9704885964, 9848741703

**ఇ. శ్రీనాథ్ శ్రేష్ఠి**
గణేష్ స్ట్రీట్, జనగాం, వరంగల్ జిల్లా.
Cell : 9573552963, 8096958359.

**ఎ. రాఘవేంద్ర శ్రేష్ఠి**
శ్రీకృష్ణ మెడికల్స్ & జనరల్స్
పటేల్ నగర్, 3వ క్రాస్ హోస్పేట,
బళ్ళారి జిల్లా, కర్ణాటక రాష్ట్రం.
Cell : 097318 16452, 096111 33635.

**A.V. LAKSHMI NARAYANA**
San Antonio, TEXAS, U.S.A
+1(210) 714 9696, +1(210) 527 3436

**K.SIVA KRISHNA**
Atlanta, GEORGIA, U.S.A
+1(404) 551 3297, +1(470) 658 7635

10

## యోగీశ్వరుల వారి రచనల సారాంశము

1) త్రైత సిద్ధాంత గ్రంథములలో అక్షర సముదాయమే, ఆత్మ సమాచారమై ఉన్నది. త్రైత సిద్ధాంత గ్రంథములలో క్షయ అక్షయ సమాచారము, పరమాత్మ సమాచారము ఉన్నది.

2) త్రైత సిద్ధాంత సంబంధ గ్రంథములను భౌతికముగా వ్రాసినది యోగీశ్వర్లు. త్రైత సిద్ధాంత అనుబంధ గ్రంథములలో అభౌతికముగా యోగశక్తి ఉన్నది.

3) త్రైత సిద్ధాంతము ఇందూ (హిందూ) ధర్మములలో విప్లవాత్మకమైనది. త్రైత సిద్ధాంత గ్రంథములలోని జ్ఞానము సంచలనాత్మకమైనది, చదివి చూడండి.

4) త్రైత సిద్ధాంతము లోకములో అన్నిటికంటే గొప్పది. త్రైత సిద్ధాంత గ్రంథములు అన్ని గ్రంథములను మించినవి, దాని రచయిత యోగులకు ఈశ్వరుడైన యోగీశ్వరుడు.

5) త్రైత సిద్ధాంత గ్రంథములు కనిపిస్తే దుష్టశక్తులు భయముతో వణికిపోతాయి. త్రైత సిద్ధాంత గ్రంథములను దగ్గర ఉంచితే యోగశక్తికి తాళలేక భయపడిపోతాయి.

6) త్రైత సిద్ధాంత జ్ఞానము భగవద్గీత తరువాత చెప్పబడిన అతి గొప్ప జ్ఞానము. త్రైత సిద్ధాంత గ్రంథములలో కృష్ణుడు ముందు చెప్పని జ్ఞానమును కూడా యోగీశ్వర్లు చెప్పారు.

7) త్రైత సిద్ధాంత జ్ఞానము మానవ జీవితమునకు గొప్ప వెలుగు. త్రైత సిద్ధాంత వెలుగులోనికి పోయిన వానికి అది దైవశక్తి అని తెలియును.

8) త్రైత సిద్ధాంత భగవద్గీతను వ్రాసినది యోగీశ్వర్లు. అందువలన త్రైత సిద్ధాంతము అంటే ఏమిటో, అది ఎంత గొప్పదో తెలియబడినది.

9) త్రైత సిద్ధాంతమును గురించి తెలియగలిగితే, యోగీశ్వరుల గ్రంథములను చదువగలిగితే, ఏ మతస్థుడైనా ఒప్పుకొని తీరును, దానిని ఆచరించును.

10) త్రైత సిద్ధాంతము ప్రత్యక్షముగా భగవంతుడు చెప్పినది. అందువలన అన్ని మతముల సారాంశము త్రైత సిద్ధాంత గ్రంథములలో కలదు.

11) త్రైత సిద్ధాంత గ్రంథములు వ్యక్తి వ్రాసినవి కావు, వ్యక్తిలోని శక్తి వ్రాసినవి. అందువలన అన్నీ రహస్యములే చదివి తెలుసుకోండి.

12) త్రైత సిద్ధాంతము భగవద్గీత, బైబిలు, ఖురాన్ గ్రంథములలో కలదు. అయినా హిందువులకుగానీ, క్రైస్తవులకుగానీ, ముస్లీమ్‌లకుగానీ ఆ విషయము తెలియదు.

# ముందు మాట

**శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల** వారికి సాష్టాంగ దండ ప్రణామములు అర్పిస్తున్నాను. జ్ఞానులారా! ఈ విశ్వములో ఎన్నో భాషలు కలవు. మొత్తము భాషలు 7105 కాగా, అందులో లిపి యున్నవి 3570 భాషలున్నట్లు సమాచారము కలదు. లిపిలేనివి 696 కలవు. మిగతా 2839 భాషలు మారుమూల ప్రాంతములలో తక్కువ జనాభా మధ్య కలవు. వాటిలో లిపి గల భాషలు ఇవియని చెప్పలేము. అట్లే లిపి లేని భాషలు ఇవే అని కూడా చెప్పలేము. 'భాష' భావమును వ్యక్తము చేయుటకు ఉపయోగపడును. అటువంటి భాషలకు లిపి ఉండవచ్చును లేక ఉండకపోవచ్చును. ఇన్ని భాషల ఆవిర్భావములో ఏ భాష మొదట ఆవిర్భవించింది? అనే ప్రశ్న వేసుకున్నట్లయిన కొంత పరిశోధిస్తే "తెలుగు భాషే మొదట ఆవిర్భవించింది" అని చెప్పవచ్చును. సృష్ఠి జరిగిన తరువాత కొన్ని యేండ్ల వరకు భావాలను వ్యక్తపరచుటకు భాషతో కాకుండా సైగలతో, శబ్దములతో, గీతలతో ఉండేది. అంటే ఏ భాష ఈ ప్రపంచములో ఆవిర్భవించాలన్నా మొదట మనుషులనుండి వచ్చిన శబ్దములే ఆధార మగును. అయితే సృష్ఠి జరిగిన తొలిరోజులలో మనుష్యుల నుండి వెలువడిన ఎన్నో భావ శబ్దములలో మొదట ఏర్పడిన భావపూరిత భాష ఏదయి ఉంటుంది? ఈ ప్రశ్నకు మనం జవాబు వెతకగలిగితే ఇంచు మించుగా ఆ భాషకే మొదట లిపి కూడా ఏర్పడింది అని అనుకోవచ్చును.

ఈ విశ్వాన్నంతటినీ సృష్ఠించిన వాడు దేవుడు. ఈ విషయంలో ఏకీభవించని వారు కొందరు ఉండవచ్చు. వారి డా॥ మండూక సిద్ధాంతాన్ని వదలివేద్దాం. పెద్దపెద్ద శాస్త్రవేత్తలు సైతం దేవుడున్నాడని అంగీకరించారు. ఇప్పుడు దేవుడు లేడని చెప్పేవారి జాబితాను చూడవలసిన అవసరంలేదు.

దేవుడు లేడు అని చెప్పేందుకు కూడా శాస్త్రబద్ధత అవసరం కదా! అని వారు ఆలోచించరు. దేవుని సృష్ఠి అంటే ఇలా ఉంటుంది అని అందరూ తెలియుటకు సృష్ఠి జరిగినది. సృష్ఠి జరిగిన తరువాత సృష్ఠి ఎంత విచిత్రముగా యున్నదో కొంత కొంత ఇప్పుడిప్పుడే మనిషికి అర్థమగు చున్నది. దేవుడున్నాడని తెలిపే నిమిత్తము అందరి శరీరాలలో అక్షరునిగా ఉన్న ఆత్మ, జీవాత్మ (జీవుడు)తో కూటస్థునిగా యుండి ఆధ్యాత్మిక భావపరంపరలు బయటకు వెడలే శబ్దములతో తొలి మానవ శరీరముల నుండి తెలుపగా, అదియే మొదటి భాషగా ఏర్పడినది. విశ్వంలో అదే మొదటి భాష గావున కొన్ని వేల సంవత్సరముల వరకు ఆ భాషకు ఏ పేరూ పెట్టబడలేదు.

ఈ విషయములు వాస్తవము అనుటకు ఆధారాలను చూపించడమే ఈ నా ప్రయత్నం. అయితే ఆ విధముగా ఆధారాలు చూపించుటకు ఆధారము మాత్రము శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి సంచలనాత్మక గ్రంథములు. ఆయన ఇప్పటికి 80 గ్రంథములు రచించటం జరిగినది. ఆ గ్రంథములలో వారు తెలియజేసిన తెలుగు పదాల ప్రాముఖ్యతను చదివి ఆశ్చర్యముతో పాటు ఆనందమును పొందితిని. ఏ భాషలోనూ లేని ఆధ్యాత్మిక పద సంపద తెలుగు భాషలోనే ఉన్నట్లు భావిస్తున్నాను. అలాగని మిగతా భాష పదాలలో ఆధ్యాత్మికత స్ఫురించుట లేదు అని చెప్పటం నా ఉద్దేశ్యం కాదు. **ఆత్మను అధ్యయనం చేయటమే ఆధ్యాత్మికత,** అయితే దానికొరకై ఆధ్యాత్మిక అర్థాలిచ్చే భాష ఒకటి యుంటుంది. ఆ ఒక్కటే “తెలుగు భాష” అని చెప్పే ప్రయత్నమే ఈ రచన. **“దేశ భాషలందు తెలుగు లెస్స”** అని చెప్పిన శ్రీకృష్ణదేవరాయలు తెలుగు

వాడు కాదు. ఆయన మాతృభాష తుళు భాష. ఈ విధముగా తెలుగు భాషను కొనియాడిన పాశ్చాత్యులూ యున్నారని మనందరం గుర్తుకు తెచ్చుకొంటే, వారు తెలుగు భాషాభిమానులు కారు భావాభిమానులని గుర్తెరగవచ్చును. కనుక నేను కూడా ఈ గ్రంథాన్ని భాషాభిమానంతో కాక భావాభిమానంతోనే వ్రాసితిని అని విన్నవించుకుంటున్నాను.

సృష్ఠిరహస్యాన్ని తెలిసి, సృష్ఠికర్తను (దేవున్ని) చేరే జ్ఞానాన్ని ఆకాశవాణి శబ్దము ద్వారా మొట్టమొదట సూర్యగోళంలో ఉన్న జీవునికి అందజేసింది. గ్రహించుకునేది గ్రహమను నిర్వచనం ప్రకారము సూర్యున్ని గ్రహము అనవచ్చు. ఖగోళ శాస్త్ర ప్రకారము అది నక్షత్రమే. కానీ అందులో ఉన్న జీవం ఆకాశ శబ్దాన్ని అర్థము చేసుకుంది కనుక సూర్యగోళంలో ఉన్న జీవుడు గ్రహమే అగును. దైవ జ్ఞానాన్ని వినిన సూర్యుడు తన కిరణముల స్పర్శతో కృతయుగములో యున్న మనువు అనే రాజునకు తెలిపాడు. ఎట్లు తెల్పాడు? అలాగే మనువుకే ఎందుకు తెలియజేశాడనే? ప్రశ్నలకు జవాబులు శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారు వ్రాసిన **"ఆదిత్య"** అనే గ్రంథాన్ని, **"ద్రావిడ బ్రాహ్మణ"** అనే గ్రంథాన్ని పాఠకులు చదువగలరు. అప్పటికే ఏర్పడిన మొదటి భాషలోనే మనువుకు తెలియజేసి, ఆ భాషకు 'తెలుగు' అని పేరు పెట్టినది సూర్యుడే. ముందు ముందు 'తెలుగు' పద ప్రాముఖ్యతను శ్రీ స్వామివారు వివరించిన దానిని ఈ గ్రంథములో తెలియజేసెదను. ఇప్పటికైనా మనమందరము మేల్కొని తెలుగు భాషా ప్రాముఖ్యతను తెలుసుకుని, ఆంగ్ల భాషతో సహా ఆధ్యాత్మిక స్ఫూర్తి మన తరతరాల వారికి అందించాలంటే తెలుగు భాషను తల్లిదండ్రులు వారివారి పిల్లలకు నేర్పి,

అందులో ఉండే ఆధ్యాత్మికతను పరిచయం చేస్తే తప్ప అసలైన ఆత్మజ్ఞానులం కాలేము. ఎప్పుడైతే ఆత్మజ్ఞానులం కాలేదో, ఈ భౌతిక ప్రపంచములో వచ్చే ఒడిదుడుకులకు తట్టుకోలేక 'రెంటికి చెడ్డ రేవడిలా' తయారగుదుము. అందుకే శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారు రచించిన గ్రంథములను చదివి, చదివించి తరతరాల వారిని ఆధ్యాత్మికతలో తేలియాడేటట్లు చేసి, వారితో సహా మనమూ తేలియాడుదాం రండి....

ఇట్లు
ఓ భక్త పరమాణువు
**ఆరవెల్లి ధన్వంత్రీ ఆచార్యులు**


తప్పక చదవండి ! ప్రథమ దైవగ్రంథము చదివించండి !!

సంచలనాత్మ రచన

# త్రైత సిద్ధాంత భగవద్గీత

**(578 శ్లోకములతో)**

వెల: 420/-

త్రిమత ఏకైక గురువు, త్రైత సిద్ధాంత ఆదికర్త

**శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు**

ఆధ్యాత్మికరంగములో సంచలనాత్మకమైనది, విజ్ఞాన రంగములో విప్లవాత్మకమైనది. 5000 సంవత్సరముల నుండి తెలియని దైవరహస్యము లన్నియూ ఈ గ్రంథములో బయల్పడినవి. జీవాత్మ, పరమాత్మ, మధ్యలో మూడవదైన ఆత్మ ఏమిటో, దాని పనితనము ఏమిటో తెలిపిన త్రైత సిద్ధాంతముతో కూడుకొన్న భగవద్గీత ఇది. ఈ భగవద్గీత అద్వైత, విశిష్టాద్వైత సిద్ధాంతములను కాదని తెలిపి **త్రైతసిద్ధాంతమును** ప్రతిపాదించినది. దీనిని చదివితే దైవజ్ఞానమంటే ఏమిటో తెలియును.

# తెలుగు – వెలుగు

## (విశ్వ భాషలందు తెలుగు మిన్న)

ఈ సువిశాల విశ్వంలో ఎన్నో జీవులు. అన్ని జీవులకు ఒక నిర్ధిష్ట జీవన విధానం, లెక్కకు అందని జీవుల సంఖ్య. ఇంత వైవిధ్యత, విభిన్నత జీవులలో ఎట్లు కలిగిందో పూర్తిగా వివరించలేము. ఈ వైవిధ్యభరిత జీవులను వాటి ఆవాసాలను సృష్టించేదెవరు? ఒక్కొక్క జీవి గూర్చి, వాటి జీవన విధానం గూర్చి పరిశోధించి నమోదు చేయాలంటే ఏ ఒక్కరికో సాధ్యంకాని విభిన్నత. ఇన్ని జీవులలో కంటికి కనిపించని ఎన్నో సూక్ష్మ శరీర భాగములు. సూక్ష్మ శరీర భాగములైన మనస్సు, బుద్ధి, చిత్తము, అహం మరియు ఆత్మ, జీవాత్మ , పరమాత్మలు ఉన్ననూ ఏ డాక్టర్, ఏ శాస్త్రవేత్త జీవుల శరీరాన్ని కత్తిరించి వాటిని చూపించలేని అసమర్థత. ఆ అసమర్థతను కప్పి పుచ్చుకునేందుకు అట్లాంటివేవీ శరీరాలలో లేవని వాదించే కుహనా మేథావులు.

ఈ వైవిధ్యభరిత జీవులలో బుద్ధి అనే పొర పల్చగా ఉండే మానవులను, తెలివిగలిగి, ఈ విశ్వంలో దేనినైనా గ్రహించుకోగల జీవులుగా పరిగణించవచ్చును. ఈ విధంగా సృష్టిని, సృష్టికర్త అయిన దేవున్ని, పరమాత్మను తెలియాలని ప్రయత్నం చేస్తున్న వారూ గలరు. అయితే ఈ విషయాలు కనుగొనాలంటే **"శ్రద్ధ"** అనేది అవసరం, శ్రద్ధ రెండు విధములు. ప్రపంచాన్ని భౌతిక విషయాలను కనుక్కునే శ్రద్ధ ఒకటి. అభౌతికమైన విషయాలను తెలుసుకునే శ్రద్ధ ఇంకొకటి. అభౌతికమైన విషయాలను తెలుసుకునే దానినే ఆధ్యాత్మిక విద్య అందురు. దానినే బ్రహ్మవిద్య అందురు. ఆ విద్యయందు శ్రద్ధ కలిగి దానిని తెలుసుకున్న జీవులు భౌతికమంతా అభౌతికము మీదనే ఆధారపడింది అని తెలియగలిగి **"శ్రద్ధావాన్ లభతే**

**జ్ఞానమ్"** అనే వాక్యాన్ని అనుసరించేవారుగా ఉందురు. ఈ విధానంలో పూర్తి స్వేచ్ఛను జీవులకు దేవుడు ఇచ్చెను. భౌతిక విషయాలను తెలుసుకుని క్రొత్త విషయాలను అందజేసే జ్ఞానాన్ని ఇవ్వటంలో మాత్రం దేవుడు, అక్షరుడు అనే ఆత్మద్వారా నియంత్రిస్తున్నాడు. అందుకే ప్రపంచం విభిన్నం, జీవులు, జీవనశైలి విభిన్నం. వారి ద్వారా తెలియబడిన జ్ఞానం కూడా విభిన్నం మరియు అసంపూర్ణం.

ఇక ప్రస్తుత విషయానికి వచ్చినట్లయిన దేవుని విధానం, ఈ సృష్ఠిరహస్యములను తెలుసుకునే నిమిత్తమై జ్ఞానాన్ని ఆకాశవాణి ద్వారా మొట్టమొదట తెలుసుకున్నవాడు సూర్యుడే. ఆయన గ్రహించిన జ్ఞానాన్ని అప్పటికే పేరు లేని భాషతో పాక్షికంగా ఆధ్యాత్మిక జ్ఞానం కల్గిన త్రేతాయుగపు ప్రజలకు మొత్తం విశ్వానికే దైవజ్ఞానం అందజేయబడింది. అయితే మొట్టమొదట ఈ విశ్వంలో ఏర్పడిన భాషలోనే సూర్యుడు చెప్పి ఆ భాషకు **"తెలుగు"** అని నామకరణం చేశాడు. దానిని గూర్చి శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారు తెలియజేసిన విషయాన్ని ముందు ముందు చెప్పే ప్రయత్నం చేయుదును. ఈ విధంగా కొన్ని వేల సంవత్సరములు ఆధ్యాత్మిక జ్ఞానులుగా ఉన్న ప్రజలు, మంచి ఉంటే చెడు దాని ప్రక్కనే ఉన్నట్లు, వెలుగు ఉంటే దాని ప్రక్కనే చీకటి ఉన్నట్లు, ఆత్మజ్ఞానం ప్రక్కనే మాయాజ్ఞానం ఉంటుంది అన్నట్లుగానే ఆనాటి ప్రజలలో కూడా వారి వారి తలలలో గుణముల రూపములో ఉన్నదే మాయ. ఎందుకనగా గీతాచార్యుడు "గుణమయి మమ మాయా" అని అంటాడు. కనుకనే వారితలలో ఉన్న మాయే పనిచేసి అజ్ఞానులుగా ఎట్లు మారిపోయారో తెలియాలంటే శ్రీ స్వామి వారు ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారు వ్రాసిన **"వార్తకుడు - వర్తకుడు"** అనే గ్రంథమును చదివినచో తెలియును.

అప్పటి వరకు తెలుగు భాషయే విశ్వభాషగా ఉండిననూ, మాయా ప్రభావముతో ఇప్పటికి 7105 భాషలుగా తయారయ్యెను. అయితే ఆ భాషలన్నింటిని తక్కువ చేసి మాట్లాడినట్లుగా మీరు భావించరాదు.

తెలుగు భాష దైవ జ్ఞానమునకు దగ్గరగా అర్థములను కలిగి యుండుట వలన తెలుగు భాషను అన్ని విధములా దైవభాషగా చెప్పవచ్చును. తెలుగు భాషలో యున్నన్ని అక్షరములు మరి ఏ ఇతర భాషలో లేవు. అందువలన ఏ చిన్న శబ్దమయినా తెలుగు భాషా లిపి వలన వ్రాయవచ్చును. భూమండలమునకు శక్తినిచ్చు సూర్యుడు పలుకబడిన భాషగా, ఆత్మ జ్ఞానమును వర్ణించడములో తెలుగుకు తెలుగే సాటియని చెప్పవచ్చును. ప్రాచీన మరియు ఆధునిక కవులనుండి ప్రాచీన మరియు ఆధునిక పరిశోధకులు సైతం తెలుగు భాషను పొగిడినవారే, తెలుగు రుచిని ఆస్వాదించినవారే. “దేశ భాషలందు తెలుగు లెస్స” అని పలికిన శ్రీకృష్ణ దేవరాయల నుండి, “తెలుగు వెలది పలుకు తీయని పలుకులు, వినినయంత రాగధ్వనులు దూకు, తెలుగు పలుకు కన్న తీయనిదున్నదా?” అని ప్రశ్నించిన మహాకవి దాశరథి వరకు తెలుగు భాషను కొనియాడినవారే. విజయనగర సామ్రాజ్యకాలములో 16వ శతాబ్దములో భారతదేశానికి వచ్చన వెనీషియన్ యాత్రికుడు “నికోలో డి కాంటి” అజంత పదాలతో కూడిన తెలుగు భాష సొగసుకు అబ్బుర పడ్డాడు. ఆయన తెలుగును “ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్” (Italian of the East) గా అభివర్ణించాడు. అదే విధంగా బ్రిటీష్ రాజ్యంలో తెలుగు ప్రాంతములో పనిచేసిన చార్లెస్ ఫిలిప్స్ బ్రౌన్ గారు తెలుగు భాషపై మమకారం పెంచుకుని తెలుగు భాషకు ఎనలేని సేవ చేశాడు. తెలుగు – ఇంగ్లీష్ నిఘంటువును రూపొందించాడు. పైన పేర్కొన్న నికోలోడికాంటి, ఫిలిప్ బ్రౌన్ మొదలగు పాశ్చాత్యులను సైతం రంజింప చేసిందంటే అది దైవ భాష, తొలిభాష కనుకనే అని నా అభిప్రాయం.

తమిళులు, కన్నడిగులు, మళయాలీలు కూడా తెలుగు గాన మాధుర్యంచేత ఆంధ్రపద నిర్వచనం కన్యాకుమారి నుండి తపతీ వరకు నివసిస్తున్న జనులందరినీ ఒక్కచోట చేర్చగలదు అని సర్ సి.వి. రామన్ గారు చెప్పారు. ఎందరో కవులు గొప్ప గొప్ప కావ్యాలు రాశారు, శతకాలు వ్రాశారు. అన్నమాచార్యుడు, త్యాగయ్య, క్షేత్రయ్య, రామదాసు వంటి వాగ్గేయకారులు సంకీర్తనలు వ్రాశారు. వారు సృష్టించిన సాహిత్యమంతా తెలుగు జాతివారి సంపద. అందుకే సురవరం వారు తెలుగు భాషను తలచుకుంటూ "తేనె తేటల నవకంపు సోలకును సాటియగును మా తెలుగు భాషామ తల్లి" అని కీర్తించాడు. అదీ తెలుగు సొగసు.

తెలుగు భాషా ప్రాచీనతకు నిదర్శనగా సుప్రసిద్ధ గ్రీకు చరిత్రకారుడు, ప్రామాణిక పండితుడు అయిన "జార్జి థాంప్సన్" ప్రాచీన కాలం నుండి చుట్టరికాలకు, బంధుత్వాలకు సంబంధించిన పేరుకు బహుళ సంఖ్యలో ప్రత్యామ్నాయ పదాలున్న భాష ప్రపంచ భాషల్లో ఒక్క తెలుగు భాష మాత్రమేనని ప్రాచీన గ్రీకు చరిత్రలో పేర్కొనటం మనకు గర్వకారణం. ఆర్యుల కుట్రపూరితమైన పన్నాగంలో ద్రావిడ భాషగా యున్న తెలుగు భాష నెట్టివేయబడింది. ఈ విషయములో లోతైన సమాచారం కొరకు శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారు రచించిన **"ద్రావిడ బ్రాహ్మణ"** అనే గ్రంథాన్ని చదివినట్లయిన తెలియును. ఆయన మాటలను ఈ గ్రంథములో సంక్షిప్తముగా వివరించెదను. శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారు చెప్పిన విషయాలకు ప్రపంచ మేధావులు తెలియచేసిన విషయాలతో తులనాత్మక పరిశీలన చేసి వివరింప ప్రయత్నం చేసెదను. శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారు "ద్రావిడ బ్రాహ్మణ" గ్రంథములో ఏమి చెప్పారో ఆయన మాటల్లోనే "మనిషి నివాసము భూమండలము.

కొన్ని ప్రాంతములను, కొన్ని గ్రామములను కలిపి మండలము అనుట అందరికీ తెలిసిన విషయమే. అలాగే కొన్ని దేశములను కలిపి భూమండలము అని అనుచున్నాము. భూమండలములో ఎన్నో దేశములు కలవు. అటువంటి దేశములలో భారతదేశము కూడా ఒకటి. మనమందరము భారతదేశంలో నివసిస్తున్నాము. భారతదేశమును ఉత్తర దక్షిణ ప్రాంతములుగా విభజించితే, ఉత్తర దేశమున గల రాష్ట్రములలో నివసించువారిని ఆర్యులుగా, దక్షిణ భారతదేశమున గల రాష్ట్రములో నివసించు వారిని ద్రావిడులుగా చెప్పుచున్నాము. ఒకే దేశములోని వారిని రెండు పేర్లతో పిలవడమేమిటని ఎవరికైనా ప్రశ్న రావచ్చును. దానికి మా జవాబు ఇలా కలదు. వాస్తవానికి ఆర్యులు భారతదేశము వారు కారు. పూర్వము భారతదేశమంతా నివసించు ప్రజలను ద్రావిడులు అనేవారు. పూర్వము ఉత్తరమున కాశ్మీరు మొదలుకుని దక్షిణమున శ్రీలంక వరకు, తూర్పున బంగ్లాదేశము మొదలుకొని పడమర దిక్కున గల పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ వరకు భారతదేశము విస్తరించియుండెడిది. కృతయుగము చివరి వరకు ఈ దేశము ఇందూ దేశముగా పిలువబడేది. (ఇచ్చట జ్ఞానానికి గుర్తు అయిన చంద్రుని పేరుగా గలదని దానినే ఇందూదేశమని అనేవారని పాఠకులు గమనించగలరు). భారతదేశము అనేపేరు కృతయుగములో లేనేలేదు. కృతయుగములో మధ్య ఆసియా ఖండములోని భూభాగములో ఆర్యులు నివసించెడివారు. కృతయుగము తరువాత త్రేతాయుగములో మధ్య ఆసియా ఖండములో సంభవించిన కరువు, కాటకముల వలన తినే తిండిలేక, బ్రతుకుతెరువు కొరకు అక్కడి ప్రజలు ఇతర ప్రాంతములకు వలసపోవడము జరిగినది. మధ్య ఆసియాకు చెందినవారైనందున వారిని ఆర్యులు అనడం జరిగింది. వారు గుంపులు గుంపులుగా తయారై కాశ్మీరము,

సింధూనది పరివాహకము చేరుకుని, అక్కడ నుండి ఆఫ్ఘనిస్తాన్, పంజాబ్ వరకు రావడం జరిగింది. తరువాత కాలము గడుచుకొలది ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ మొదలగు భూభాగమంతా ఆక్రమించుకోవటం జరిగింది. భారతదేశమునకు వాయువ్య దిశన గల పర్వత ప్రాంతముల ద్వారా కొందరూ, సింధూనది మీదగా కొందరూ మార్గము చేసుకుని వచ్చిన ఆర్యులు యుద్ధ ప్రియులు అయినందున వారిని ద్రావిడులు అడ్డుకోలేక పోయారు. తాము స్వతంత్రముగా ఉండదలచుకొన్న ఆర్యులు ఉత్తర దేశమునుండి ద్రావిడులను భయపెట్టి తరిమివేశారు. ద్రావిడులు శాంతిప్రియులు, పోట్లాటలయందు ఆసక్తి లేనివారై ఉత్తరదేశమును వదలి క్రమేపీ దక్షిణదేశమునకే పరిమితమై పోయారు. మధ్యప్రదేశ్ చివరిలో వింధ్య పర్వతములు భయంకర అరణ్యము ఉండుట వలన వింధ్య పర్వతముల వరకే ఆర్యులు ఉండిపోయారు. అప్పటి నుండి ఉత్తర భారతదేశమంతయూ ఆర్యుల దేశమని, దక్షిణ భారతదేశమంతయూ ద్రావిడుల దేశమనీ పిలువడము జరిగినది.”

ఇంకను శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారు ఆర్యుల గూర్చి, వారి భాషను గూర్చి ఏమి చెప్తున్నారో పరికించి ప్రపంచ మేథావులు చెప్పే విషయాలతో సరిపోల్చుకుందాము. “మధ్య ఆసియానుండి వచ్చిన ఆర్యులు మొదటికి భారతదేశము వారు కాదు. వారి భాష కుడా హిందీ భాష కాదు. వారు మన దేశానికి రాక పూర్వమే లిపిలేని భాష కల్గియుండెడి వారు. అటువంటి సమయంలో ఇందూ దేశమున ప్రవేశించిన ఆర్యులు, తమ భాష మీద పట్టుకోల్పోకుండా ఉండుటకు, ఒక ప్రక్క సంస్కృత భాషను వాడుచూ, మరొక ప్రక్క సంస్కృతములో కొన్ని తెలుగు పదములను మరికొన్ని ఇతర క్రొత్తపదములను కలుపుకుని ఒక ప్రత్యేక భాషను తయారు

చేసి, అంతవరకు ఇందువులు వాడుచున్న తెలుగును తమవారు వాడకుండా కట్టుదిట్టము చేసుకున్నారు. ఆ విధముగా ఆర్యులు తయారుచేసిన భాషయే నేడు భారతదేశములో అత్యధికముగా యున్న హిందీ భాష. మొదట తెలుగును ఆధారము చేసుకుని హిందీ భాషను తయారు చేయటం వలన తెలుగు పదములు హిందీ భాషలో ఎక్కువగా నేటికినీ కనిపిస్తున్నవి. ఈ విధముగా త్రేతాయుగములోనే లిపి గల తెలుగు, హిందీ భాషలు రెండు, ఒక లిపిలేని సంస్కృత భాష తయారయినవి. తెలుగు భాష త్రేతాయుగములోనే క్రమేపీ తగ్గుతూ వచ్చి కేవలం దక్షిణాదిలో గల కర్నాటక, ఆంధ్ర, తమిళనాడు, కేరళ రాష్ట్రముల వరకే పరిమితమైపోయినది. అలాగే సంస్కృతమునకు వారణాసి కేంద్రముగా ఉండగా, హిందీ భాష ఉత్తర దేశమంతా వ్యాపించి పోయింది. ఆర్యులు తయారుచేసిన హిందీ భాషకు లిపిని వారే తయారు చేశారు కనుక, హిందీలిపితోనే సంస్కృత భాషను వ్రాసుకొనెడివారు. హిందీ భాష తయారు కానంతవరకు, సంస్కృతమును మాట్లాడటము తప్ప వ్రాయుటకు వీలుపడేదికాదు. ఆర్యులు ఇందూదేశములోనికి రాకముందే ఋగ్వేదమును కొంత మాటల రూపములో చెప్పుకొనెడివారు. ఆ విధముగా వారికి వేదము అత్యంత ప్రీతి పాత్రమైనదే కాకుండా పూజ్య భావమైనదని చెప్పవచ్చును. కొంత వరకు సంస్కృత భాషలో మాటల రూపములో చెప్పుకొను ఋగ్వేదము ఇందూ దేశములోనికి వచ్చిన తరువాత, హిందీ లిపిని తయారు చేసుకున్న తర్వాత ఋగ్వేదమును సంపూర్ణముగా తయారు చేయడం జరిగింది. ఆర్యులు మొట్టమొదట మన దేశంలో ప్రవేశించిన తరువాత తెలుగు భాషను చూసి ఆశ్చర్యపడి, అది తమ భాష కాదని బాధతో అసూయ చెంది, తెలుగు భాషలోని పద్యమును బోలునట్లు సంస్కృతములో ఏదో ఒకటి తయారు చేయాలని చాలాకాలము ప్రయత్నించి,

చివరకు తెలుగులో ఉన్న వ్యాకరణమును పోలిన ఛందస్సును సంస్కృతములో తయారు చేసుకొన్నారు. సంస్కృతములో తయారు చేసుకున్న ఛందస్సును అనుసరించి ఛందోబద్ధముగా శ్లోకమును తయారు చేయటం నేర్వగలిగారు.

తెలుగులో ఎన్నో కావ్యములను కవులు పద్యములలో వ్రాసినట్లు ఆర్యులు తమ చరిత్రను, వేదములను, ఉపనిషత్తులను, భగవద్గీతను మొదలగు వాటిని శ్లోకముల రూపములో వ్రాయగలిగారు. కృతయుగము తర్వాత త్రేతాయుగములో సంస్కృతమును అభివృద్ధి చేసుకున్న ఆర్యులు హిందీ భాష లిపిని ఉపయోగించి మొదటి త్రేతాయుగములోనే రామాయణాన్ని సంస్కృత శ్లోకములలో వ్రాశారు. అలా మొదలైన వారి రచనలు మహాభారతము వరకు సాగాయి. అలా కలియుగము వరకు వ్రాయబడిన ఎన్నో సంస్కృత గ్రంథములను, మన తెలుగు కవులు సంస్కృతము నుండి తెలుగులోకి వ్రాసి మనకు అందించారు. సంస్కృతములో వ్రాయబడిన భారతమును మన తెలుగు కవులైన నన్నయ, తిక్కన, ఎఱ్ఱాప్రగడ అనువారు ముగ్గురు కలసి తెలుగులోనికి పద్యముల రూపములో వ్రాసి ఇచ్చారు. ఆర్యుల శ్లోకములలో కంటే తెలుగు పద్యములలో ఉన్న మహాభారతమే గొప్పగా కొనియాడబడగా, దానిని ఆర్యులు గతములో చేసిన అసూయ పనులన్నీ నేటి ద్రావిడులకు ఏమాత్రము తెలియకుండా పోయినవి. అంతే కాక మేము ద్రావిడ జాతివారమను విషయముకూడా దక్షిణ దేశమువారు మరచిపోయారు." ఇదండీ శ్రీ స్వామివారి అమూల్య సందేశం. మీకింకా సందేహం ఉంటే కొంతలో కొంత మనతో ఏకీభవిస్తున్న సమాచారం తరువాత పేజీలో ఇవ్వబడింది చదవండి.

అభిప్రాయం (సాక్షి 22/11/15) (ఆదివారం)

# తెలుగు: ఎప్పుడు? ఎక్కడ? ఎలా?

-- సింధూ నది ప్రాంతం నుండి ద్రావిడులు దక్షిణాదికి వలస వచ్చారని చరిత్ర చెప్పుతూ ఉంది. మరి వారు వలస రాకపూర్వం దక్షిణ భారతదేశమంతా జనశూన్యంగా ఉండినదా? జనావాసాలూ, జనాలూ లేనే లేరా? ఉండుంటే వారికొక భాష ఉండదా? వారి భాష ఏమైంది?

దాక్షిణాత్య జనులు దక్షిణ భారతదేశం లోనే ఆవిర్భవించార నడమే సహజ సిద్ధాంతం.


దక్షిణ భారతదేశంలో మొట్ట మొదట వెలసిన ప్రముఖ ఆదిమానవులు నివాసం ఏర్పాటు చేసుకొన్న తుంగభద్రా, కృష్ణానదీ తీర పర్వతారణ్యాల్లే రామాయణంలో చెప్పబడిన కిష్కింధ. రామునికి కిష్కింధలోనే జనావాసాలు కనబడ్డాయి. కిష్కింధ సమీపంలో ఋశ్యమూకమూ, మాల్యవంతమూ అనే కొండల పేర్లు ప్రస్తావించబడ్డాయి. ఇప్పుడు కూడ హంపి వద్ద ఉన్న రెండు కొండలకు ఆ పేర్లే ఉన్నాయి.



కరణం బాలసుబ్రహ్మణ్య పిళ్ళై
9502304027

కిష్కింధలో నివాసం చేసుకొని ఉండినవారే రామాయణంలో చెప్పబడిన వానరులు. వారే ఆధునిక చరిత్రకారులు చెబుతున్న ద్రావిడులు. వాల్మీకి ఈ వానరులకు తోకలున్నట్లు వర్ణించినాడు కానీ అది కావ్య సౌందర్యానికే కావచ్చు. వారు మామూలు కోతులైతే వాల్మీకి వారిని అంతటి బృహత్కాయులుగా, శక్తిమంతులుగా వర్ణించి ఉండడు. అలా వర్ణిస్తే అది హాస్యాస్పదమౌతుంది. కాబట్టి వారు నిస్సం దేహంగా బృహత్కాయులైన, అనాగరికులైన ఆదిమానవులే. వారు మాట్లాడుతూ ఉండిన భాషే మూల దక్షిణ భారతభాష. ఆధునిక చరిత్రకారులు చెప్పే మూల ద్రావిడ భాష.

ఉత్తరాది వారి నాగరికత దక్షిణాది నాగరికత కంటే చాలా ప్రాచీనమైనది. దక్షిణాదిలో భాషలు ఇంకా శైశవ దశలో ఉండగానే ఉత్తరాది వారి



**ఒక విధంగా చూస్తే గాథాసప్తశతి తెలుగు భాషలోని ప్రథమ వాఙ్మయం-మౌక్తికం. హాలుడు ఆ గాథలలోని సౌందర్యానికి ముగ్ధుడై వాటిని ప్రాకృత భాషలోనికి (రాజభాషలోనికి) ఆర్యావృత్తాలలోనికి అనువదించి ఉంటాడు.**

సంస్కృతంలో గొప్ప వాఙ్మయమే- వేదాలు- వెలిసింది. దక్షిణాదిలో ఒక పరిపాలనా వ్యవస్థ లేని కాలంలోనే ఉత్తరాదిలో రాజు, మంత్రులు, సేనాధిపతి, సైన్యమూ, పన్నులు, ఉద్యోగులు మొదలైన పాలనా వ్యవస్థ ఏర్పడింది.

శ్రీరాముడు వనవాసం నెపంతో దక్షిణాదికి వచ్చి గోదావరీ తీరంలో నిలవడమూ, ఖరదూషణాదులను చంపడమూ, అందుకు ప్రతీకారంగా రావణుడు సీతను అపహరించడమూ, రామలక్ష్మణులు కిష్కింధ వాసులతో సఖ్యం చేసుకోవడమూ, వారి సాయంతో లంకకు వెళ్ళి రావణుని వధించి తిరిగి అయోధ్యకు చేరుకోవడమూ భారతదేశ చరిత్రలో అతి ముఖ్యమైన ఘట్టం. ఇది ఒక విధంగా రాజకీయ

వ్యవస్థ లేని దక్షిణ భారతదేశాన్ని ఆర్య సంస్కృతి లోనికి లాగుకొనే ప్రయత్నం. రాజకీయ, సాంస్కృతిక దండయాత్ర.

దక్షిణాదిలో మూలద్రావిడ భాష ఇంకా పరిపక్వమూ, వాఙ్మయ నిర్మాణ సమర్థమూ కాకముందే సంస్కృత భాష దక్షిణాదిపైన ఉప్పెనలా విరుచుకుపడింది. ఉత్తరాదికి సమీపంలో ఉన్న నేటి తెలుగు కన్నడ ప్రాంతాల మీద సంస్కృత ప్రభావం ఎక్కువగా పడింది. సంస్కృతం ఆధిక్యత క్రింద అచ్చమైన మూల ద్రావిడ పదాలు అనేకం మాయమై పోయాయి. భాష యొక్క మూల లక్షణాలైన క్రియా పదాలు, సర్వనామాలు మొదలైనవి మాత్రం ఎలాగో చెక్కుచెదరకుండా నిలిచాయి. తెలుగు కన్నడ ప్రాంతాలకు దక్షిణంగా ఉండిన తమిళ ప్రాంతం పైన సంస్కృత భాషా ప్రభావం అంతగా పడలేదు. తమిళం మూలద్రావిడ భాషకు దగ్గరగా నిలబడింది. తెలుగు, కన్నడం ఇంచుక దూరంగా జరిగిపోయాయి. ఇవికాక మూల ద్రావిడ భాష నుండి అనేక చిన్న చిన్న భాషలు చీలిపోయాయి. ఈ రీతిగా దక్షిణాది భాషలలో విభిన్నత్వం ఏర్పడటానికి చాలా కాలమే పట్టి ఉండవచ్చు.

దాక్షిణాత్య భాషల వారు తమకంటూ ఒక లిపిని తయారుచేసుకొన్న సందర్భంలో తెలుగు భాష మాట్లాడేవారు తమ ఉచ్చారణకు అవసరమైన ముప్పై ఆరు అక్షరాలనేకాక సంస్కృత పదాల ఉచ్చారణకు అవసరమైన మరో ఇరవై అక్షరాలను కలుపుకొని తమ వర్ణ సమామ్నాయాన్ని రూపొందించుకొన్నారు.

ఇక లిపి విషయానికొస్తే దక్షిణాది లిపులు కూడా బ్రాహ్మీలిపి నుండి పరిణమించినవే అంటున్నారు కొందరు భాషాశాస్త్రవేత్తలు. కానీ అది అంత సమర్థనీయంగా కనిపించదు. క్రీ.శ.575లో వేయబడిన కలిమెళ్ళ ధనంజయుని తొలితెలుగు శాసనంలోనూ, క్రీ.శ.848లో వేయబడిన అద్దంకి పండరంగని తొలి తెలుగు పద్యశాసనంలోనూ ఉన్న అక్షరాలను పరిశీలిస్తే ఆ శాసనాల లిపికీ బ్రాహ్మీలిపికీ పెద్దగా పోలికలు కనబడడం లేదు. న, ణ, డ మొదలైన మూడు నాలుగు అక్షరాలు మాత్రం నాగరి లిపిని పోలి ఉన్నాయి. తక్కినవన్నీ స్వతంత్రమైన లిపిగానే

కనబడుతూ ఉన్నాయి.

మాటలు సద్యఃస్ఫురణతో హఠాత్తుగా పుట్టుకొస్తాయి. మాటలు పుట్టడానికి అవసరమే తప్ప ప్రయత్నం అవసరం లేదు. లిపి అట్లా కాదు. లిపి వ్యాప్తి చెందాలంటే పరస్పర అంగీకారంతో అక్షర రూపాన్ని సృష్టించడం, జ్ఞాపకం పెట్టుకోవడం, పునఃప్రయోగం మొదలైన అనేకాంశాలు అవసరమౌతాయి. మౌఖిక వాఙ్మయం వ్యక్తిగత సృష్టి- లిపి సామూహిక సృష్టి. బహుశా తెలుగు లిపికి ఈ విధమైన రూపకల్పన, అధికార ముద్ర శాతవాహనుల కాలం చివరి నుండి విష్ణుకుండినుల కాలం మధ్య ఏర్పడి ఉండవచ్చు. విష్ణుకుండినుల కాలంలోనూ తరువాత ఆంధ్రదేశాన్ని ఏలిన రాజులకాలంలోనూ తెలుగు లిపి పరిపుష్టంగా శాసనాలలో కనబడుతూ ఉంది.

తెలుగువాడైన శాతవాహన రాజైన హాలుడు క్రీ.శ. మొదటి శతాబ్దంలో గ్రామీణ ప్రజలు పాడుకుంటూ ఉండిన ఏడు నూర్ల గాథలను 'గాథాసప్తశతి' పేరుతో సంకలనం చేశాడు. ఆ గాథలన్నీ ప్రాకృత భాషలో ఉన్నాయి. గ్రామీణ ప్రజలకు ప్రాకృత భాషతో పని ఏమి? వారు ఆ గాథలను తెలుగులోనే రచించి ఉంటారు. ఒక విధంగా చూస్తే ఇదే తెలుగు భాషలోని ప్రథమ వాఙ్మయం- మౌఖికం. హాలుడు ఆ గాథలలోని సౌందర్యానికి ముగ్ధుడై వాటిని ప్రాకృత భాషలోనికి (రాజభాషలోనికి) ఆర్యావృత్తాలలోనికి అనువదించి ఉంటాడు.

ఆనాడే గనుక తెలుగు భాషకు లిపి ఉండుంటే, హాలుడు ఆ గాథలను తెలుగులోనే యథాతథంగా తెలుగు గ్రామీణులు రచించిన ఛందస్సులోనే గ్రంథస్థం చేసి ఉండుంటే, తెలుగు భాషను రాజభాషగా చేసుకొని ఉండుంటే, ఈనాడు భారతఖండంలో తెలుగు యొక్క ప్రాబల్యమూ, తెలుగు వారి యొక్క కవితా వైభవమూ ఎంతో ఉజ్జ్వలంగా ఉండేవి.

*(చరిత్ర, తెలుగు, సంస్కృతం మీద సాధికారత ఉన్న కరణం బాలసుబ్రహ్మణ్య పిళ్ళె 'తెలుగు: ఎప్పుడు.. ఎక్కడ.. ఎలా?' చిరుపొత్తం రాశారు. అందులోని కొన్ని భాగాలే పై వ్యాసం.)*

న్యూస్‌పేపరులో వచ్చిన సమాచారం చదివారు కదా! శ్రీ కరణం బాలసుబ్రహ్మణ్య పిళ్ళై గారు వ్రాసిన పై సమాచారం శ్రీ స్వామివారు వ్రాసిన సమాచారంతో సరిపోతున్నది కదా! ఆర్యులు చేసిన కుట్ర అని శ్రీ స్వామి వారు చెప్తే నమ్మనివారు ఈ సమాచారం చూసైనా నమ్మవలసిందే. ఇంకా సంస్కృత భాషకంటే ముందే తెలుగు లిపి ఏర్పడింది అనే విషయానికి కూడా ముందు ముందు ప్రపంచ ఆధారాలు వివరించెదను. స్వతంత్ర లిపి కలిగినవి ద్రావిడ భాషలు. అంతేగానీ సంస్కృతం నుండి తెలుగు భాషేమీ ఏర్పడలేదు. మీరు చూసిన పైన పేపర్‌లో సమాచారం పాక్షికంగా కలదు. పూర్తి సమాచారం కొరకు డా॥ వెలమల సిమ్మన్న గారు రచించిన "తెలుగు భాషా చరిత్ర" అనే పుస్తకము నుండి కొంత సమాచారం సేకరించితిని. ఈ పరిశోధనలో వారు వ్రాసిన గ్రంథము నాకు తోడ్పడినందుకు ఆయనకు ధన్యవాదములు తెలుపుకుంటున్నాను. ఇప్పుడు డా॥శ్రీ వెలమల సిమ్మన్న గారు తెలియజేసిన అంశాలతో శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వారు తెలియజేసిన సందేశంతో తులనాత్మక పరిశీలన గావించెదను. ఇంతకుమునుపు పేజీలలో శ్రీ స్వామివారు తెలియజేసిన విషయాలను చదివే ఉంటారు. వాటితో సరిపోయే అంశాలు డా॥ శ్రీ వెలమల సిమ్మన్న గారి రచనలో గలవు. వాటిని సంక్షిప్తముగా సంకలనం గావిస్తున్నాను. ఇక చదవండి.

1) ప్రపంచములో మొదటి భాష ఏది? ఎప్పుడు పుట్టినది? ఎక్కడ పుట్టినది? అసలు భాషోత్పత్తి ఎలా జరిగింది? అనే ప్రశ్నలకు ఇప్పటికీ జవాబులు లేవు?

2) ప్రారంభములో ప్రపంచములో ఒకే భాష వుందని, క్రమక్రమంగా అనేక భాషలు అయ్యాయని భాషావేత్తలు అభిప్రాయపడ్డారు. చిన్నగా

వున్న ప్రపంచము ఎలా అభివృద్ధి చెంది పెద్దదిగా విస్తరించిందో, అదే విధముగా భాషలు కూడా విస్తరించాయి. దేశకాల ప్రాంతాల బేధాలనుబట్టి, ఆయా జాతి జనుల ఉచ్ఛారణలో బేధాలనుబట్టి వేర్వేరు రూపాల్ని పొంది, వైవిధ్యాన్ని పొందిందని భాషా శాస్త్రజ్ఞులు అభిప్రాయపడ్డారు. దీనినే 'ఏక మూల భాషావాదం' అని అంటారు. ఇలా కాకుండా ప్రారంభములో అనేక భాషలు పుట్టి క్రమక్రమముగా ఎక్కువ భాషలు అయ్యాయని మరి కొందరు భాషా వేత్తలు అభిప్రాయపడ్డారు. దీనినే 'బహుమూల భాషావాదం' అని అంటారు. మొత్తము మీద ప్రారంభములో "ఒకే భాష అనేక మార్పులకు లోనై కాలక్రమములో ఆ భాష నుంచి అనేక భాషలు పుట్టాయని" ఎక్కువ మంది భాషా శాస్త్రజ్ఞులు అంగీకరించిన విషయం.

ఈ రెండు అంశాలతో మనము పరిశీలించినచో శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారు చెప్పిన సృష్టి ప్రారంభములో మొట్టమొదట ఒకే భాష ఉన్నదనీ, ఆ భాషనుండే ఎన్నో భాషలు వచ్చినవనీ, ఆ భాషకు పోటీగా ఏ భాషా తయారవని కృతయుగపు రోజులలో ఆ భాషకు పేరు ఉండేది కాదని తరువాత దానికి 'తెలుగు' అని నామకరణం జరిగిందన్న సందేశం పై పరిశోధనతో సరిపోవుచున్నది.

ఇంకను డా॥ వెలమల సిమ్మన్న గారు వారి పరిశోధనాంశములు మనము మరికొంత పరిశీలిద్దాం. మూడవ అంశాన్ని భారతీయ భాషల వర్గీకరణ ఎట్లా ఉండేదో ఒకసారి చూసి ఆర్యుల ప్రభావం ద్రావిడులపైన ఏ విధంగా రూపాంతరం చెందిందో అనే విషయాన్ని తెలుసుకుందాము.

## భారతీయ భాషలు - ప్రధాన భాషలు:-

ప్రక్క పేజీలో యున్న సమాచారము ప్రకారము ఈ నాలుగు

## భారతీయ భాషలు-ప్రధాన భాషలు

**1) ఇండోఆర్యన్ భాషా కుటుంబం**
↓
**వైదిక సంస్కృతం**
↓
**లౌకిక సంస్కృతం**
↓
**పాళీ, ప్రాకృతం**
↓
**అపభ్రంశ భాషలు**
↓
**నవీనౌత్తరాహ భాషలు**
↓

| | |
|---|---|
| 1. హిందీ | 2. ఉర్దూ |
| 3. బెంగాలీ | 4. పంజాబి |
| 5. అస్సాం | 6. గుజరాతి |
| 7. ఒరియా | 8. మరాఠి |
| 9. కాశ్మీరి | 10. కొంకణి |
| 11. నేపాలి | 12. సింధి |
| 13. ఇతర భాషలు | |

**2) ద్రావిడ భాషాకుటుంబం**

**ఉత్తర ద్రావిడ భాషలు** ↓
1. బ్రాహుయీ
2. మాల్తో
3. కందుఖ్

**మధ్య ద్రావిడ భాషలు** ↓
1. తెలుగు
2. గోండి
3. కొండ
4. పెంగో
5. ముండ
6. కుయి
7. కువి
8. కొలామి
9. నాయకీ
10. పర్జీ
11. గదబ
12. ఒల్లారి

**దక్షిణ ద్రావిడ భాషలు** ↓
1) తమిళం
2) మళయాళం
3) కన్నడం
4) తుళు
5) కొడగు
6) కోత
7) తొద
8) ఒడగ

**3 ఆస్ట్రో-ఏషియాటిక్ భాషా కుటుంబం** ↓
1. సంతాలీ
2. ముండారీ
3. హు
4) సవర
5) కోర్కు
6) జ్వాంగ్
7) కాశి
8) నికోచారిస్

**4 టిబెటో బర్మన్** ↓
1. బొడా
2. మణిపురి
3. లుష్టా
4) గారో
5) భూతిమ
6) నెవారి
7) లెప్చా
8) ఆస్మక
9) మికిర్

భాషా కుటుంబాల్లో ద్రావిడ భాషా కుటుంబమే చాలా ప్రాచీన భాషా కుటుంబమని, అదే దేశీయమైందని, ప్రముఖ భాషా శాస్త్రజ్ఞులు అభిప్రాయపడ్డారు. అంతేకాక ఆంత్రపాలజిస్టుల అభిప్రాయం కూడా ఇదే అని డా॥వెలమల సిమ్మన్న గారు చెప్పారు. దీనిని అనుసరించి మనము పరిశీలించినట్లయిన శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారు ఏ పరిశీలన, పరిశోధన చేయకుండానే చెప్పిన అంశాలను బేరీజు వేసినట్లయిన, ఆర్యులు మొట్టమొదట హిందీ భాషను తయారు చేసి, తరువాత ద్రావిడులైన మనపై దండెత్తి తెలుగు పదాలను సంగ్రహించి, హిందీలిపిని ఉపయోగించి వారు అప్పటికే మౌఖికంగా మాత్రమే మాట్లాడుచున్న సంస్కృత భాషకు లిపిని తయారు చేశారు. అదే మాటకు భాషల వర్గీకరణలో ఆర్యుల భాషా కుటుంబంలో హిందీ భాష ఉండుట గమనించగలరు. (ముందు పేజీలో గల పట్టికను పరిశీలించుము.)

ఉత్తర భారతదేశములో జీవిస్తున్న ద్రావిడ ఆస్ట్రో-ఏషియాటిక్ భాషా వ్యవహర్తలు, సంస్కృతం మాట్లాడే ఆర్యుల రాకతో బలవంతంగా క్రిందికి నెట్టివేయబడ్డారు అని కూడా డా॥ వెలమల సిమ్మన్న గారి పరిశోధనలో తేలింది. దీనికి శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారు చెప్పిన ఆర్యులు ద్రావిడులను యుద్ధపటిమతో ఓడించి, వారి పరిసరాలను ఆక్రమించు కున్నారు అనే మాటకు ఇది సరిపోతున్నది.

ఆచార్య బరోగారు, గంగా తాంబూల, కదళీ, వాల కంబళ మొదలైన పదాలు ద్రావిడ భాషా కుటుంబాలనుండే సంస్కృతంలో చేరాయని అభిప్రాయపడ్డాడు. పైన చెప్పినవే కాకుండా ఈ భాషా కుటుంబాల పదాలు అనేకం సంస్కృతంలో చేరాయని మరికొంత మంది భాషావేత్తలు నిరూపించారు. ఈ విధముగా దీనిని పరిశీలించినచో శ్రీ ఆచార్య

ప్రబోధానంద యోగీశ్వరుల వారు చెప్పిన అంశం సరిపోతున్నది. ఆయన చెప్పినది ఏమనగా! “ఆర్యులు మన తెలుగు భాషలో ఉన్న పదాలను తీసుకొని హిందీ లిపిని ఉపయోగించి సంస్కృత భాషకు లిపిని తయారు చేశారు” అనే సందేశం వాస్తవమే అని నిరూపించినట్లయింది కదా! ఎందుకంటే సుమారు క్రీ.పూ. పదవ శతాబ్దం తర్వాతే సంస్కృత లిపి ఏర్పడి ఉంటుందని భాషా వేత్తలు కూడా అభిప్రాయపడుతున్నారు.

**ద్రావిడ భాషలు - ఆర్యుల ప్రభావం :-** “తల్లి సంస్కృతంబె యెల్ల భాషలకు” అని మూల ఘటిక కేతన గారు భావించారు. అదే విధముగా ‘జనని సంస్కృతంబు సకల భాషలకు’ అని వినుకొండ వల్లభామాత్యుడు చెప్పిన మాటలను బట్టి ఇంకా మరికొందరు కవులు, పండితులు చెప్పిన అభిప్రాయాల ప్రకారం తెలుగు భాష, సంస్కృత భాష నుండి పుట్టినట్లుగా అందరూ భావించారు. అంతేకాక ద్రావిడ భాషలన్నింటికీ సంస్కృత భాషే మూలమని మహామహా పండితులు కూడా గ్రుడ్డిగా నమ్మారు. తెలుగు భాషపై పరిశోధన చేసిన పాశ్చాత్య భాషా శాస్త్రజ్ఞులు అయిన 1) ఫ్రాన్సిస్ వైట్ ఎల్లిస్, రాస్మస్ క్రిష్టియన్ రాస్క, స్టెన్‌కొనో మొదలగు వారు శాస్త్రీయ పద్ధతిలో పరిశోధన చేసి సంస్కృత భాషనుండి తెలుగు పుట్టలేదని నిరూపించి పండితుల కళ్ళు తెరిపించారు. దీని గూర్చి పూర్తి సమాచారము కొరకై డా॥వెలమల సిమ్మన్న రచించిన ‘తెలుగు భాషా చరిత్ర’ చదువగలరు.


**తెలుగు, తెనుగు పదాలు పరిశీలన :-** తెలుగు, తెనుగు పదాలలో ఏది మొదటిది, దేనినుండి ఏది వచ్చింది పరిశీలిద్దాము. ‘త్రిలింగ’ అనే శబ్దం నుండి ‘తెలుగు’ పుట్టిందని కొందరు విమర్శకులు భావించారు. కానీ శైవమతం ప్రచారం సమయములో ఈ పదం ఉద్భవించింది అని

చెప్తున్నారు కనుక  అది ఊహ మాత్రమే కానీ నిజం కాదు.  కొమర్రాజు లక్ష్మణ రావుగారు 'తెలుగు' శబ్దం చాలా ప్రాచీనమైనదని దానినుంచే సంస్కృత 'త్రిలింగ' శబ్దం సృష్టించబడిందని చెప్పారు.  మన భాషకు తెలుగు భాష అనే పేరే జన వ్యవహారంలో చాలాకాలం నుంచి ఎక్కువగా ప్రాచుర్యం ఉంది.  అందుచేత 'తెలుగు' పదమే ప్రాచీనమైనదని చెప్పవచ్చును.  తమిళ, కర్ణాటక ప్రాచీన శాసనాల్లో 'తెలుగు' అను పదమే స్పష్టంగా కనిపిస్తుంది. తెలుగు అనే పదము నుండే తెనుగు అను పదము పుట్టిందని నిర్ధారించ వచ్చు అని వారి పరిశోధనలో డా॥వెలమల సిమ్మన్న గారు వివరించారు.

ఈ 'తెలుగు' అనే పదములోనే ఎంతో గొప్ప అర్థముందని, శ్రీ ఆచార్య ప్రబోధానందయోగీశ్వరుల వారు వ్రాసిన **"లు' అంటే ఏమిటి? (తెలుగు)"** అనే గ్రంథములో అద్భుతంగా వివరించారు.  ఈ సందేశాన్ని సంక్షిప్తముగా చూసినట్లయిన "ప్రపంచ విషయములలోని పదములకు దైవ విషయముల లోని పదములకు అర్థము వేరువేరుగా యుండును. దైవికముగా అర్థమును తెలియుటకు ప్రయత్నిస్తే  పూర్వము సూర్యుడు తాను తెలిపిన బోధలో దేవుడు మూడు విధముల, మూడు ఆత్మలుగా విభజించాడని తెలియునట్లు  మొదట తాను  (సూర్యుడు) మాట్లాడిన భాషకు **'తెలుగు'** అని పేరు పెట్టాడు.  'తెలుగు'లో మూడు అక్షరములు కలవు.  అలాగే దేవుని భాగములో మూడు ఆత్మలు గలవు.  ఒకటి పరమాత్మకాగా, రెండవది ఆత్మకాగా, మూడవది జీవాత్మగా ఉన్నది.  జ్ఞానము తెలియని మనుషులకు జీవాత్మ ఒక్కటే తెలియును.  పరమాత్మ ఆత్మ శరీరములోనే యున్నారన్న విషయము అజ్ఞానులకు తెలియదు.  సూర్యుడు చెప్పిన మాట ప్రకారము మనిషి శరీరములో మూడు ఆత్మలు గలవను జ్ఞానమునకు గుర్తుగా, మూడు అక్షరముల పేరును తాను చెప్పిన భాషకు

'తెలుగు' అని పేరు పెట్టడము జరిగినది. 'తెలుగు' పదము చివరిలో 'గు' అను అక్షరము జీవాత్మకు గుర్తుగా గలదు. తెలుగు అను పదములో మొదటి అక్షరము 'తె' అనునది పరమాత్మకు గుర్తుగా యున్నది. తెలుగు పదములో మధ్య అక్షరము 'లు' అనునది గలదు. అయితే 'లు' అను అక్షరము శరీరములో **మధ్యాత్మకు** గుర్తుగా ఉంచబడినది. జీవుడు ఒక వైపు దేవుడు మరొకవైపు ఉండగా వారి ఇరువురినీ కలిపి 'లు' అను అక్షరము బహువచనము చేయుచున్నది.

తెలుగు పదములో దేవుడు అను ఏకవచనమును, జీవుడను ఏకవచనమును కలుపుచూ ఆత్మ ఇద్దరితో సంబంధపడియుండి, రెండు ఆత్మలను కలిపి బహువచనము చేయుచున్నది. ఆత్మ అటు దేవునితోనూ ఇటు జీవునితోనూ రెండువైపులా రెండు ఆత్మలతో కలిసియున్నదని తెలియుటకు రెండు కొమ్ములున్న 'లు' అను అక్షరమును 'తె' కు, 'గు' కు మధ్యలో సూర్యుడు ఉంచి 'తెలుగు' అని చెప్పాడు. 'లు' కు రెండు చేతులు లాగా రెండు కొమ్ములు ఉండుట వలన, ఒక చేతితో పరమాత్మను, ఒక చేతితో జీవాత్మను పట్టుకొని మూడు అక్షరముల 'తెలుగు' పదమును క్రిందగల పటములో చూడవచ్చును.



ఇప్పుడు ‘లు’ అంటే ఏమిటి? అను ప్రశ్నకు ‘లు’ అంటే ‘ఆత్మ’ యని తెలిసినది. ప్రక్కన గల చిత్రపటములో ‘తె’ అనే పరమాత్మతో ‘లు’ అను ఆత్మ కొంత కలిసియున్నట్లు తెలియడమే కాక ప్రక్కనేగల జీవాత్మతో అంటీ అంటక ప్రక్కనే యున్నట్లు తెలియుచున్నది. పరమాత్మకు, జీవాత్మకు మధ్యలో ఆత్మయుండుట వలన ఆత్మను మధ్యాత్మయని కూడా అనవచ్చును. ఆత్మను భగవద్గీత, బైబిల్, ఖురాన్ గ్రంథములలో చెప్పియున్నా, ఆత్మయను పేరుతో ఎవరూ చెప్పకుండా ఆత్మ మాయ చేసినది. ఆత్మ యొక్క అసలు సిసలు పేరు ‘ఆత్మ’ అయినా మధ్య దైవగ్రంథములలో ‘తండ్రియని’ చెప్పబడింది. ప్రథమ దైవగ్రంథము (భగవద్గీత)లో ఆత్మను ఆత్మనియే చెప్పారు. చివరి దైవ గ్రంథమైన ఖురాన్‌లో త్రోలేవాడు, దూతయని చెప్పబడినది. అయినా ఎవరూ ఆత్మను ఆత్మగా కాకుండా ఇటు జీవాత్మగానో, అటు పరమాత్మగానో లెక్కించారు తప్ప మధ్య ఆత్మగా ఎవరూ గుర్తించలేదు. నేడు అనేక భాషలున్నవి. వాటిలో కొన్నింటికి లిపియున్నది. అయినా ఆ భాష పేర్లలో అర్థము లేదు. అట్లే భాష యొక్క లిపిలో కూడా అర్థము లేదు. భాషకు అర్థము, మరియు భాష యొక్క లిపికి అర్థము ఒక్క ‘తెలుగు’ భాషకే కలదనీ, తెలుగు భాష **‘జ్ఞాన చిహ్నము’**గా భూమిమీద తయారయినదనీ, ఆ విషయము ఇంతవరకూ ఎవరికీ తెలియదని చెప్పుచున్నాము.” ఇదండీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారు ‘తెలుగు’ అనే పద ప్రాముఖ్యతను వివరించిన వివరములో సంక్షిప్తరూపము. పూర్తి వివరములు తెలియాలంటే పాఠకులు **“లు’ అంటే ఏమిటి (తెలుగు)”** అనే గ్రంథాన్ని చదువగలరు.

ద్రావిడులు అని పేరుగల్గిన భారతీయులు ఎందుకు ‘ద్రావిడులు’ అని పేరు పెట్టుకున్నారో తెలుసుకునే ప్రయత్నం చేద్దాము. ముందుగా

“ద్రావిడ” అనే పదము ఎప్పటిది, ఏ విధముగా ఆ పదం ఉత్పత్తి చెందింది. ఆ పదములో ఉన్న ప్రాముఖ్యతను, ప్రాచీనతను పరిశీలిద్దాము. ముందుగా డా॥వెలమల సిమ్మన్నగారి పరిశోధనా అంశాలను తెలుసుకుని శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారు తెలియజేసిన విషయంతో అను సంధానిద్దాము. ముందుగా డా॥శ్రీ వెలమల సిమ్మన్నగారు ఏమి చెప్పారో సంక్షిప్తముగా చూద్దాము. ‘ద్రవిడ’ శబ్దము నుండి ఏర్పడిన విశేషణ రూపం ద్రావిడ పదం. “ద్రావిడ’ పదం సంస్కృత శబ్దమని రాబర్ట్ కాల్వెల్, యస్.కె. ఛటర్జీ మొదలైన వారు అభిప్రాయపడ్డారు. తమిళ భాషా వ్యవహర్తల్ని ‘ద్రయిడు’ లని కూడా అంటారు. ‘ద్రయిడ’ పదంలోని ‘య’ ‘వర్ణం’ ‘వ’ గా మార్పు చెంది ‘ద్రవిడ’ పదం ఏర్పడిందని, కొందరి అభిప్రాయం. తమిట్ అనే దేశ్య పదం ‘ద్రావిడ’ పదంగా సంస్కృతీ కరించబడిందని తమిళ భాషా వేత్తల అభిప్రాయం. పై ఆధారాలన్నీ ఊహలు మాత్రమే అని మనము మరచిపోకూడదు. ద్రావిడ పదం ఆయా కాలాల్లో జాతిపరంగానూ, దేశపరంగాను, భాషపరంగాను ప్రాచీన కాలంనుండి వ్యవహారంలో ఉంది.

శ్రీ శంకరాచార్యులు, శ్రీ రామానుజాచార్యులు, జగన్నాథ పండిత రాయులు మొదలైన వారు తాము ‘ద్రావిడు’లమని చెప్పుకున్నారు. దక్షిణాంధ్ర యుగంలోని కవులు, రచయిత్రులు రచనల్లో ‘ద్రావిడ పదం’ జాతి, దేశ, భాషా పరంగా వాడబడింది.

మొత్తం మీద ప్రాచీన కాలం నుంచి ‘ద్రావిడ’ శబ్ద జాతిపరంగా దేశపరంగా, భాషపరంగా ఒకేమారు వాడుకలో ఉన్నట్లు స్పష్టమవుతున్నది. ఇవండీ డా॥శ్రీ వెలమల సిమ్మన్నగారు రచించిన గ్రంథంలో ముఖ్యమైన అంశాలు. ఇప్పుడు “ద్రావిడ” అనే పదానికి ఏమి అర్థముందో ఎప్పటి

నుంచి ఉందో శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారు ఏమి తెలియ జేస్తున్నారో చూద్దాం.

“ద్రావిడులు’ అను పేరు ఆనాటి కృతయుగము మనుషులకు ఎలా వచ్చిందో తెలుసుకుందాము. ఆసియా నుండి వచ్చిన వారు ‘ఆర్యులు’ అను పేరుతో పిలువబడకముందు వారిని వారు ఆసీయులు అని చెప్పుకొనెడి వారు. ఆసీయులంటే ఆసియా ఖండములో నివసించేవారని అర్థము. అటువంటి వారు ఇందూ దేశములో ప్రవేశించిన కొంత కాలమునకు ద్రావిడుల వద్ద జ్ఞానమును చూచి వారు తమకంటే గొప్పవారు కారు, వారు ఎప్పటికీ తక్కువవారే అను భావము వచ్చునట్లు ఆసీయులను పేరును కొద్దిగా మార్పుచేసి ‘ఆర్యులు’ అని చెప్పుకున్నారు. ఆర్యులు అనగా గురువులు అను అర్థము వస్తుంది కనుక, తాము గురువులమైతే మిగతా వారందరూ తమ క్రింద శిష్యులుగానే ఉంటారు అను ఉద్దేశ్యముతో తమను ఆర్యులుగా భారతదేశమునకు వచ్చిన తరువాత చెప్పుకోవడము జరిగింది.


ఆనాటి ద్రావిడులు ఆర్యులు చేయు కుట్ర, కుతంత్రములను గ్రహించలేక, వారి దృష్టి అంతయూ ఆత్మజ్ఞానము మీద లగ్నము చేయుచుండిరి. భూమిమీద ప్రప్రథమముగా జ్ఞానము తెలిసినది దక్షిణ దేశమున అయినందున, దేవుడు పంచిన జ్ఞానము దక్షిణ ప్రాంతము వారికి బాగా అంటుకొని అందరూ జ్ఞానులుగానే యుండెడివారు. మొదట దైవ జ్ఞానమును తెలిసిన వారికి ‘ద్రావిడు’లు అని పేరు రావడము జరిగినది. దైవజ్ఞానము తెలిసిన తర్వాత వారిలో ముఖ్యులైన వారు కొందరు ఆత్మ ప్రేరణచే తమ దేశమునకు పేరు పెట్టుకోవాలని వారిని ద్రావిడులు అనక

మునుపే అనుకోవటం జరిగింది. అప్పుడు వారు ఇందూ దేశమని పేరు పెట్టుకోవడం జరిగింది. ఇందు అనగా జ్ఞాని అని అర్థము. దైవజ్ఞానమునకు గానీ, ప్రపంచ జ్ఞానమునకు గానీ చంద్రుడు అధిపతియని జ్యోతిష్య శాస్త్రములో కూడా తెలియుచున్నది. ఇందూ అనగా 'జ్ఞాని' అని అర్థము. అయితే జ్ఞానులు అనుమాట ప్రపంచ జ్ఞానులా? పరమాత్మ జ్ఞానులా? అను ప్రశ్నను రేకెత్తించగలదు. అందువలన అటువంటి ప్రశ్నకు సమాధానంగా తాము పరమాత్మ జ్ఞానులమే, ప్రపంచ జ్ఞానులము కాదు అన్నట్లు ప్రజలకు ప్రత్యేకమైన పేరును పెట్టడం జరిగినది. ఆనాడు ఉన్న ప్రజలు ఎటువంటి జ్ఞానులో అటువంటి జ్ఞానము తెలుపు నిమిత్తం **'ద్రావిడ'** అను మూడు అక్షరముల పేరును ఎన్నుకొని దేశ ప్రజలందరినీ ద్రావిడులు అని అనటం జరిగినది. ఆనాడు సూర్యుని ద్వారా తెలిసిన జ్ఞానము ఏదైతే ఉన్నదో, దానికి సరిపడు పేరును అర్థసహితముగా "ద్రావిడ" అను మూడు అక్షరములను కూర్చిన పేరును పెట్టడమైనది.

తాము తెలుసుకొన్న జ్ఞానము అత్యున్నతమైన పరమాత్మ జ్ఞానము. ఇందులో ప్రకృతి జ్ఞానముకు సంబంధము లేకుండా కేవలము పరమాత్మ జ్ఞానము మాత్రమే ఉన్నది. పరమాత్మ సృష్టి పూర్వము ఒక్కడే అయినా సృష్టి తర్వాత మూడు ఆత్మలుగా విభజింపబడి విశ్వమును సృష్టించాడు. ఆ విషయాన్నే భగవద్గీతలో పురుషోత్తమ ప్రాప్తి యోగములో 15, 16, 17 శ్లోకాలు తెలియజేస్తున్నవి. తాను మూడు ఆత్మలుగా విభజింపబడిన వాటిలో ఒకటి జీవాత్మగా ఉండగా, రెండవది ఆత్మగా ఉండగా, మూడవది పేరులేనిదై ఆత్మకంటే వేరుగా ఉన్నదై అదే అర్థముతో పరమాత్మగా పిలువబడుచున్నది. సూర్యుడు చెప్పినదంతా మూడు ఆత్మల జ్ఞానమే అయినందున మూడు ఆత్మలకు గుర్తుగా మూడు అక్షరములను ఎన్నుకొని,

ఆ మూడు అక్షరముల పేరునే అప్పటి ప్రజలకు పెట్టడం జరిగినది. దేవుడు అనబడు పరమాత్మ నుండి ఆత్మ, జీవాత్మలు వచ్చాయి కనుక మొదట పరమాత్మకు గుర్తుగా 'ద్రా' అను అక్షరమునూ, రెండవ ఆత్మకు గుర్తుగా 'వి' అను అక్షరమునూ, మూడవ ఆత్మ జీవాత్మకు గుర్తుగా 'డ' అను అక్షరము వచ్చునట్లు చేశారు. మూడు ఆత్మల కలయికతోనున్న మనిషి అన్నట్లు 'ద్రావిడ' అను పదమునుంచి అందరినీ కలిపి ద్రావిడులు అన్నారు. 'ద్రావిడ' అను పదములో ఒక విశేషమున్నది అది ఏమనగా! పరమాత్మ, ఆత్మ, జీవాత్మ అను మూడు ఆత్మలలో పరమాత్మకు, జీవాత్మకు ఎటువంటి సంబంధము ఉండదు. జీవాత్మకు, పరమాత్మ ఎవరో తెలియదు. జీవాత్మకు అంతు చిక్కనివాడు పరమాత్మ. అయితే ఇద్దరికీ మధ్యనున్న ఆత్మ మాత్రము ఇటు పరమాత్మ తోనూ, అటు జీవాత్మతోనూ ఎల్లప్పుడు సంబంధము పెట్టుకొని ఉంటుంది. పరమాత్మ (దేవుని) ఆజ్ఞ ప్రకారము నడచుకుంటూ, జీవాత్మను (అంటే మనుషులను) కర్మప్రకారము నడుపునది మధ్యలోని ఆత్మయే. ఇంకా వివరముగా చెప్పితే పరమాత్మ రూప, నామ, క్రియలు లేనివాడు పరమాత్మతో ఏమాత్రము సంబంధములేని జీవాత్మ కూడా క్రియలు లేనివాడు. పరమాత్మతో ఏమాత్రము సంబంధము లేని జీవాత్మ కూడా క్రియలు లేనివాడే అయినా కష్ట సుఖములను మాత్రము అనుభవించడం జరుగుచున్నది. ఇకపోతే మధ్యలోనున్న ఆత్మ మాత్రము ఒక్కక్షణము కూడా ఊరక ఉండక, జీవుని కర్మప్రకారము యున్న పనులన్నింటిని తాను చేయుచుండును. శరీరము లోపల జరిగే ప్రతీ పనిగానీ, శరీరముతో జరిగే బయట ఏ కార్యమైనాగానీ వాటిని ఆత్మయే స్వయముగా చేయు చున్నదను విషయము ఎవరికీ తెలియదనియే చెప్పవచ్చును. ఒక్క కర్మయోగులకు తప్ప ఆత్మ పనిచేయు విధానము ఎవరికీ తెలియదు.

అందరూ జరిగే పనులన్నిటినీ జీవుడే చేస్తున్నాడని అనుకొంటున్నారు. జీవుడు, దేవుడు పని చేయకున్నా శరీరము లోపల ఇంద్రియములతో శరీరము బయట ఇంద్రియములతో పని చేయువాడు ఆత్మ ఒక్కడే. ఆత్మ పనులు చేయడమే కాకుండా తనకు క్రిందియున్న జీవాత్మతోనూ పైన ఉన్న పరమాత్మతోనూ ఎల్లకాలము సంబంధము కల్గియుండుట వలన పైన, క్రింద ఇద్దరితో సంబంధమున్న ఆత్మను పైన క్రింద సున్నలున్న "వి" అను అక్షరముతో గుర్తించడమైనది. "వి" అను అక్షరము పైన గుడి కల్గి, క్రింద గుడి కల్గి యుండుట వలన, రెండు వైపులా ఒకే విధముగా వంగి యుండుట వలన ఆత్మకు గుర్తుగా యుంచటంలో "వి అను అక్షరము పూర్తి న్యాయబద్ధముగా యున్నది. క్రింద "వి" ఆకారమును పెద్దదిగా చేసి చూస్తాము.




తెలుగు భాషలో "వి" అను అక్షరము జీవాత్మ, పరమాత్మలతో సంబంధమున్న ఆత్మను తన పోలికతో చూపుచున్నది. కనుక ఆత్మజ్ఞానము కలవారమను సూచనతో "వి" అను అక్షరమును మధ్యలో యుండునట్లు "ద్రావిడ" పదమును ఆనాటి జ్ఞానులు గుర్తించారు. "ద్రావిడ అను పదములో మధ్యనున్న "వి" ఆకారమును అర్థమును తెలుసుకున్నాము. అట్లే 'వి' కి

ముందు వెనుక గల ద్రా-డ అను అక్షరములను ఆనాటి జ్ఞానులు ఎలా పోల్చారో చూస్తాము.

పరమాత్మనుండి ఆత్మ, జీవాత్మ అను రెండు ఆత్మలు విభజింపబడిన వని, ముందే చెప్పుకున్నాము. అందువలన పరమాత్మను సూచించు అక్షరము రెండు అక్షరముల సమ్మేళనమై యుండవలెనను ఉద్దేశ్యముతో “దా” ను “ర” ను కలిపి ద్రా అను సంయుక్త (రెండు అక్షరములు కలిసిన) అక్షరమును ఉంచడం జరిగినది. దాని వలన రెండు ఆత్మలకు పెద్దయిన పరమాత్మ గుర్తుగా “ద్రా” అను అక్షరమును గుర్తించుకున్నాము. జీవాత్మకు “డ” అను అక్షరమును గుర్తించుకొన్నాము. జీవాత్మ ఏ ఆత్మతోను సంబంధము లేనిదైనందున ఒకే అక్షరమైన “డ” ను జీవునికి గుర్తుగా పెట్టడము జరిగినది. పరమాత్మ గుర్తు అయిన “ద్రా” అను అక్షరము ప్రక్కలో ఆత్మ గుర్తు అయిన “వి” అను అక్షరము ఉండగా, చివర జీవాత్మ గుర్తుగా “డ” ను ఉంచడమైనది. “డ” అను అక్షరము శబ్దము తెగ్గొట్టినట్లు నిలిచిపోవుచున్నది. కనుక జీవాత్మ (జీవుని) గుర్తుగా “డ” అను అక్షరమునే చెప్పుకోవడము జరిగినది. మూడు అక్షరములను కలిపి ద్రావిడ అని పలకడములో, మూడు ఆత్మలు తప్ప ఏమీ లేవు అని తెలియునట్లు “డ” అను చివరి అక్షరము తెంచేసిన శబ్దముగా పలుకబడుచుండుట వలన, మూడు అర్థములతో కూడుకున్న అక్షరములను పెద్దలు ఎన్నుకొని, మూడు ఆత్మల జ్ఞానము తెలిసినవారయిన ఇందువులను (హిందువులను) ఆ దినము ద్రావిడ జ్ఞానము కలవారను ఉద్దేశ్యముతో ద్రావిడులు అన్నారు. ఈ విధమైన భావములో ద్రావిడులన్నా, ద్రావిడ జ్ఞానము అన్నా, ఆనాడు ప్రపంచమంతా గొప్ప గౌరవముండెడిది. అందువలన ద్రావిడ జ్ఞానముగల దేశమైన దానిని జ్ఞానుల దేశము అను అర్థముతో ఇందూదేశమని ఉచ్ఛరించెడివారు.” ఇదండీ శ్రీశ్రీశ్రీ ఆచార్య

ప్రబోధానంద యోగీశ్వరుల వారు అందించిన అమూల్య సందేశం. ఆర్యులు ఏ విధంగా ద్రావిడులను మించిపోయారు, ఆర్యులు ఏ విధంగా వేదాల రచనలను, ఇతిహాస రచనలను చేసి, వారి రాతలలో ద్రావిడులను ఏ విధంగా చిత్రీకరించారు అను విషయాలను తెలుసుకోవాలంటే శ్రీ స్వామి వారు వ్రాసిన **"ద్రావిడ బ్రాహ్మణ"** అను గ్రంథం చదువవలసిందే. ఇప్పుడు మనకు "ద్రావిడ", "తెలుగు" అను పదముల ప్రాచీనత, ప్రాముఖ్యత తెలిసినట్లేకదా! ఇక డా॥ వెలమల సిమ్మన్న గారు పరిశోధించిన విషయాలతో మనం కొంత ఏకీభవించవచ్చు. ఎందుకనగా ఆయన ఆ పదాలను ప్రాచీన పదాలని మిగతా పదాలు కావని నిరూపించారు కనుక.

తెలుగు దేశంలోనే కాక తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర, ఒరిస్సా రాష్ట్రాలలో తెలుగు వారు ఉన్నారు. మారిషస్, మలేషియా, శ్రీలంక, బర్మా, దక్షిణ ఆఫ్రికా, బ్రిటీష్, కెనడా, అమెరికా, పశ్చిమజర్మనీ మొదలైన ఇతర దేశాల్లో కూడా తెలుగు భాషను మాటలాడేవారున్నారు. దీనిని అనుసరించి సృష్ఠి ఆదిలో తెలుగు భాషే మొదట ఉండేది. అది చాలా ప్రాచీనమైన భాష అని, దైవ భాష అని, ఆధ్యాత్మిక విద్యకు సరిపోవు పదములు తెలుగు భాషలో కలవని, కాలక్రమంలో ఎన్నో భాషలు తయారై ఆదాన ప్రదానాలు భాషలలో జరిగి చివరికి ఆర్యుల కుట్రతో సంస్కృతంనుండే అన్ని భాషలు ఉద్భవించాయని నమ్మేంత గ్రుడ్డివారమయిపోయామన్న విషయాన్ని శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారు ఇచ్చిన సందేశంలో సరిపోతున్నది కదా! తెలుగు భాషనుండి విడువడి తమిళ, కన్నడ, మళయాల భాషలు విడివడినాయి. అందుకనే కన్నడ భాషకు, తెలుగు భాషకు పోలికలు చాలా దగ్గరగా ఉంటాయి. కొలామీలు కూడా తెలుగుభాషలోనే మాట్లాడుదురు. వారిపైన మరాఠీభాష ప్రభావం ఎక్కువ.

ద్రావిడ భాషాపదాలు లైకికక సంస్కృతం నాటికి చాలా చేరాయి. సంస్కృత భాషలో వున్న ఈ ద్రావిడ భాషా పదాలు ఇండో-యూరోపియన్ భాషల్లో రమారమి 750 ద్రావిడభాషా పదాలు చేరినట్లు ప్రముఖ భాషా శాస్త్రజ్ఞులు గుండర్టు, కిట్టెల్, జుల్సు, బ్లాక్, రాబర్ట్‌కాల్డ్‌వెల్, ఎమెనో, బరో మొదలగువారు అభిప్రాయపడ్డారు. అటవీ, కానన, కుంతల, కుటి, కోరక, చందన, తాల, వీర, బిడాల, మాల, మీన, వలయ, మొదలైన ద్రావిడ భాషా పదాలు చేరాయి. పాశ్చాత్య దేశాలలో సైతం తెలుగు మాట్లాడేవారు ఉన్నారు. అని అనేందుకు సాక్ష్యంగా ఈ ఆర్టికల్ చదవండి.

## బర్మాలో తెలుగు 'మూన్'

*(ఆగష్టు 2014-'తెలుగు వెలుగు' మాస పత్రికలోని శీర్షిక)*

హైదరాబాద్ నుంచి 4143 కిలోమీటర్ల దూరంలోని మౌల్మీన్ నగరంలో వినిపించే 'మూన్' భాషకు తెలుగుకు దగ్గరి పోలికలు కనిపిస్తాయి. తెలుగు వారు మర్చిపోయిన ప్రాచీన తెలుగు పదాలెన్నో ఆ భాషీయుల నాలుకలపై నాట్యమాడుతుంటాయి. అలా అని, ఆ ప్రాంతంలో స్థిరపడ్డ తెలుగు ప్రజల వల్ల మన భాష ప్రభావం వారి పలుకుపై పడిందనుకుంటే పొరపాటు. ఎందుకంటే, తెలిసినంతలో 'మూన్'కు అలాంటి మచ్చుల్లేవు. మరి తెలుగుకు, దానికి ఉన్న అనుబంధానికి కారణమేంటి? ఒకే ఒక్కటి... ఆ భాషీయులు మరెవరో కారు తెలుగువారే! తెలంగాణ నుంచి వలసెళ్లిన తలైంగులే ఆ మౌల్మీన్ నగరవాసులు. నేటి మయన్మార్ (బర్మా) సమాజంలో 'మూన్ జాతీయులు'గా వాసికెక్కిన ఆ తలైంగులు.. తెలుగు నేలను విడిచిపెట్టి పదిహేను వందల సంత్సరాలయింది! పుట్టినగడ్డను వదిలి సుదూర తీరాలకు చేసిన పయనంలో ప్రాకృతిక పరిస్థితులకు అనుగుణంగా 'మూన్' పేరిట

తమకంటూ ఏ మాతృభాషను ప్రత్యేకించుకున్నా. వీరి మాటల్లో తెలుగుదనం పోలేదు, తెలంగాణను, గోదావరి నదీమతల్లిని తలచుకుంటూ వారు పాడుకునే జోలపాటలూ కనుమరుగు కాలేదు.

బాబూ...! మన ప్రియ రాజ్యం తెలంగాణ. రాజు యోగ్యుడు కాకపోవడంతో మనం యుద్ధంలో ఓడిపోయాం. తప్పనిసరి పరిస్థితుల్లో తూర్పు ప్రాంతాలకు వేగంగా తరలిపోయాం. కల్లాకపటం తెలియని ఓ గిరిజన పిల్లవాడు దారిచూపడంతో మనం ఇక్కడకు... ఈ ఎర్రనేలకు.. ప్రాచీనమైన ఈ అద్భుత పట్టణానికి వచ్చాం.

బాబూ...! కోరమండల్ సముద్రతీరం మన ప్రాంతం. గోదావరి నది పక్కనే మన స్వస్థలం. అదే మూన్ దేశం. రాజు లేకపోవడం వల్ల మనం విడిపోయం. ముదోన్ దేశానికి పక్కగా ఉన్న ఈ బిలుగ్యున్ దీవిలో అడుగుపెట్టాం. ఇదంత మన ఖర్మ ఫలితం.

జాన్ అలగ్జాండర్ స్టివార్ట్ అనే బ్రిటీష్ ఇండియా సివిల్ సర్వీసు అధికారికి ... బర్మాలోని థటోను జిల్లా జింగ్యేక్ లోని ఖాలక్–ఇన్ మఠానికి చెందిన ఒన వృద్ధ మూన్ పురోహితుడు 1926లో ఇచ్చిన రాతప్రతిలోని జోలపాటల సారాంశమిది. ఆ పాటలను విశ్లేషిస్తూ అందులోని 'తెలంగాణ, గోదావరి' తదితర పేర్లను వివరిస్తూ, మూన్ జాతీయులు భారతదేశ తూర్పుతీరం నుంచి వలసవచ్చిన వారేనంటూ...'ది సాంగ్ ఆఫ్ త్రీ మూన్స్' అనే పరిశోధన పత్రాన్ని వెలువరించిరు స్టివార్ట్. ఆయన వాదన ప్రకారం మూన్ జాతీయుల్లో 'మూన్ తాంగ్, మూన్ తే, మూన్ న్యా' అనే మూడు వర్గాల వారున్నారు. వాళ్లు బర్మాలోని పెగూ, మౌల్మీన్, బస్సేన్‌లలో స్థిరపడ్డారు. వీరు పాడుకునే పాటల్లో కనిపించే కథనాల్లో స్వల్ప భేదాలున్నా గోదావరి

నదీతీరంలోని తెలంగాణ ప్రాంతం నుంచి బర్మాకు రావడం మాత్రం నిజమని స్టివార్ట్ తేల్చారు. అందుకే వారు 'తలైంగులు' అయ్యారు.

సరే ఎలాగూ ఈ పాటలను బట్టి మూన్ ప్రజలు తెలుగువారని తేలిపోయింది. వెంటనే మౌల్మీన్‌కు వెళ్లి, 'తెలుగు సోదర సోదరీమణుల్లారా' అని పలకరించి వద్దాం అనుకుంటే కుదరదు. ఎందుకంటే, తాము భారతదేశం నుంచి వచ్చిన వాళ్లమని వారు చెప్పుకోరు. స్పష్టంగా చెప్పాలంటే, 'తెలుగు' ప్రస్తావన తెస్తే వారు అగ్గిమీద గుగ్గిలమవుతారు. తాము చైనా నుంచి బర్మాకు వలస వచ్చామని చెబుతారు. అదే నిజమని వాదిస్తారు. దీనికి కారణం.. 'తలైంగు'. ఆటవికులు, అనాథలు అనే అర్థాల్లో ఆ పదాన్ని వాడుతూ గతంలో మూన్ జాతీయులను చాలా వేధింపులకు గురిచేశారు బర్మీయులు. దాంతో తలైంగులని పిలిపించుకోవడానికి వారు ఇష్టపడరు.

స్థానిక సమాజాలనుంచి ఎదురయ్యే అవహేళనను తప్పించుకోవడానికి వలస జాతి ప్రజలు తమ సొంత అస్తిత్వానికి దూరమవడం మనకు తెలిసిన విషయమే. నేపాల్‌లోని కుశుందులు కూడా ఇలాగే 'తమను తాము' ఉద్దేశపూర్వకంగా మర్చిపోయి ఆధిపత్య వర్గాల్లో కలిసిపోయారు. ఫలితంగా వారి భాష ఇప్పుడు అంతర్ధానపు అంచులపై ఉంది. కానీ, ఇక్కడ మూన్ జాతీయులు తమను తాము చైనీయులుగా చెప్పుకుంటూ (అలా అయితే 'తలైంగు' ప్రస్తావన రాదు కదా!) భాషను మాత్రం కాపాడుకుంటున్నారు.

## పూలమ్మిన చోటే...

క్రీ.శ. 3,4 శతాబ్దాల కాలంలో మూన్ జాతీయులు దిగువ బర్మాకు

చేరుకున్నారు. నదీతీరప్రాంతాల్లో స్థిరపడ్డారు. అక్కడి ఖాళీస్థలాలను సాగుభూములుగా మార్చారు. వరి పండించారు. సువన్న భూమి (సువర్ణ భూమి) రాజ్యాన్ని స్థాపించారు. దాని రాజధాని థటోను. తొమ్మిదో శతాబ్దం వరకూ ఉనికిలో ఉన్న సువన్న భూమిని 59 మంది రాజులు పాలించారు. ఈ రాజ్యం దక్షిణ భారతం, శ్రీలంకలతో చురుగ్గా వర్తక వాణిజ్యాలను నడిపింది. మొదట్లో హిందూ మతాన్ని అవలంభించిన ఈ రాజ్యవాసులు తర్వాత బౌద్ధంలోకి మారారు. సువన్న భూమికి ఉత్తరంగా మధ్య బర్మాలో ప్యూ ప్రజలు ఉండేవారు. టిబెటో - బర్మన్ జాతికి చెందిన వారు బర్మా ఆదివాసులు. తొమ్మిదో శతాబ్దంలో వారిపై చైనా రాజు దండెత్తి వచ్చాడు. దొరికిన ప్యూ జాతీయులందరినీ యుద్ధ ఖైదీలుగా పట్టుకుపోయాడు. మిగిలిన కొద్దిమంది దక్షిణ బర్మాకు వెళ్ళిపోయారు. యుద్ధంలో ఓడిపోయి ప్యూ జాతి బలహీనపడటంతో చైనా - టిబెట్ సరిహద్దుల నుంచి కొత్త జాతి ఒకటి వచ్చి బర్మాను ఆక్రమించుకుంది. అదే ప్రస్తుత బర్మీయుల జాతి. మొదట ప్యూ జాతీయులు ఖాళీ చేసిన ప్రాంతాల్లోకి అడుగుపెట్టిన వాళ్లు రాజ్యాన్ని స్థాపించుకున్నారు. ఆర్థిక, సైనిక బలాలను కూడగట్టుకున్న తర్వాత సువన్న భూమిపై దాడులు చేయడం ప్రారంభించారు. అలా మూన్‌లకు, బర్మీయులకు వైరం మొదలైంది.

ఈ మధ్యకాలంలో, ఆ తర్వాత జరిగిన పరిణామాల వల్ల 'హంసావతి', 'హరిపుంజయ' రాజ్యాలను స్థాపించారు మూన్ రాజపుత్రులు. 17వ శతాబ్దం వరకూ బర్మీయులతో వీరికి గొడవలు జరిగేవి. మూన్ రాజ్యాలను నేలమట్టం చేసి బర్మీయులు ఆధిపత్యం సాధించడం, తర్వాత మూన్ రాజులు తిరిగి బలం పుంజుకుని స్వాతంత్ర్యం ప్రకటించుకోవడం.. ఇలా నిత్యం రణభేరి నాదాలే! దీనికి ముగింపు పలుకుతూ 3 శతాబ్దాల

కిందట మూన్‌లపై శాశ్వత ఆధిపత్యం సాధించారు బర్మీయులు. ఆ సమయంలో మూన్ ప్రజలను ఊచకోత కోశారని అంటారు.

సంస్కృత భాష నుండి తెలుగు భాష ఏర్పడింది అనుటకు ఏ ఆధారములు లేవు. ఎందుకనగా తెలుగు భాషలో ఉన్న నామవాచకములు గానీ, సర్వనామములుగానీ, క్రియాపదములు గానీ సంస్కృత భాషతో పోలికలే లేవు. అదే విధంగా అవ్యయాలలోగానీ, మొత్తం తెలుగు వ్యాకరణమంతా శోధించినా, సంస్కృత వ్యాకరణంతో ఎట్టి పోలికలు లేవు. పైగా తెలుగు పదాలే వారు (ఆర్యులు) వారి భాషలో వాడుకున్నారు అనేదానికి సాక్ష్యాలున్నా యని మీరు ముందు పేజీలలో ఇప్పటికే గ్రహించియుంటారు. ఇది నా అభిప్రాయం కాదు. ఎందరో భాషా శాస్త్రవేత్తల పరిశోధనలో తేలిన విషయాలు.

ఇప్పుడు మూడవ అంశంలోకి అడుగుపెట్టబోవుచున్నాము. అదేమనగా అన్ని భాషలకంటే ఆధ్యాత్మిక విద్య (బ్రహ్మ విద్య) కు దగ్గరగా ఉన్న భాష తెలుగు భాషయే. తెలుగు భాషలో ఉన్న పద సంపద ఆత్మజ్ఞానానికి చాలా దగ్గర సంబంధం ఉంది అనేందుకు ఆధారాలను చూపుటకు ప్రయత్నం గావించెదము. ఆ ప్రయత్నమునకు ఆధారం ముందే చెప్పినట్లు శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి కలము నుండి మరియు గళము నుండి జాలువారిన పదముల సమాహారమే అని మరొక్కపారి పాఠకులకు గుర్తు చేయుచున్నాను. ఈ పరిశీలనలో నాకు అర్థమయినది ఏమనగా! ఇప్పుడు వాడుచున్న కొన్ని తెలుగు పదములకు అసలు అర్థములు మనకు తెలియవు అన్నది ఒకటవ అంశంకాగా, ఇక రెండవది కొన్ని తెలుగు పదాలకు మరియొక అర్థములో మన వెసులుబాటుగా మార్చివేశాము అనునది రెండవ

అంశం. వీటికి శ్రీ స్వామి వారు తెలియజేసిన కొన్ని పదముల వాస్తవ అర్థాన్ని, భావాన్ని కాలక్రమంలో ఆ పదాలు ఎన్ని మార్పులకు గురై ఎలా రూపాంతరం చెంది మనకు ఉపయోగపడుచున్నవో అనే విషయాలను ముందు ముందు తెలుసుకుందాం. ప్రస్తుతం రమారమి 60 పదములను తీసుకుని పరిశీలిద్దాం. ఈ 60 పదముల అసలైన భావార్థాన్ని గ్రహించి తెలుగు భాష ఔన్నత్యాన్ని తెలుసుకుందాం రండి. ముందుగా ఒక్కొక్క పదాన్ని తీసుకుని శ్రీ స్వామి వారు ఒక్కొక్క పదాన్ని గూర్చి గంటకు పైచిలుకు దాని ప్రాముఖ్యతను చెప్పగా వాటన్నింటినీ నేను క్లుప్తంగా సంకలనం చేసే ప్రయత్నం చేస్తున్నాను. ఆస్వాదించండి.

**1. సంతకము :-** సంతకము అను పదమును విడదీసినచో స+అంతకము. ఏమిటీ అంతకమంటే 'స' కు అంతకము. ఇక్కడ అంతము అనే పదము తరువాత అంతకముగా మారింది. అంతము అనగా 'లేకుండా పోవుట' అని అర్థం. "సంత్" అనగా జ్ఞానము అని అర్థం. దీనిని పరిశోధిస్తే "స" అనే అక్షరము జ్ఞానమును తెలిపేందుకు సూచికగా వాడవచ్చును. "జ్ఞానము లేనిది" అనే అర్థం "సంతకము" అనే పదములో కలదు. అనగా నీ పేరు ఏదయితే ఉందో ఏ పేరు నీవు అనుకుంటున్నావో అందులో ఏ జ్ఞానమూ లేదు. పేరులో ఏమాత్రం జ్ఞానం లేదంటే ప్రకృతే ఉన్నట్లు. అనగా మాయా స్వరూపమైన ప్రకృతే నీ పేరులో ఉంది, దేవుడు, దేవుని జ్ఞానము నీ పేరులో ఉందనుకోవడము తప్పు. నీ పేరు నీకు సంబంధించినది కాదు అని, అందరి పేరు ముందర "×" మార్కు (తప్పు మార్కు) పెట్టి మనం సంతకము చేసెదము. ఏవైనా దరఖాస్తులు నింపేటప్పుడు సంతకము పెట్టమన్న చోట "×" పెట్టి మనమందరము సంతకం పెట్టుచున్నాము. ఉదా : × ధన్వంత్రి. ఇక హిందీ భాషలో కూడా ఆ సంతకము అనే పదాన్ని మార్చి "దశ్ఖత్"

అన్నారు. ఇక్కడ దశ్ అంటే పది, ఖత్ అంటే జాబు అని అర్థము. ఐదు జ్ఞానేంద్రియాలు, ఐదు కర్మేంద్రియాలతో కూడిన అజ్ఞానమే తప్ప నీలో ఏమీ లేదు అని 'దశ్ఖత్' అన్నారు. ఆంగ్లంలో Signature (సిగ్నేచర్) అని అన్నారు. దానిని విడదీసిన Sig nature. ఇచ్చట కూడా Sig అనేది Significance నకు సంక్షిప్తముగా తెలుసుకుంటే 'గుర్తు' అని అర్థము. nature అంటే ప్రకృతి అని అర్థం. ఇందులో కూడా "ప్రకృతి గుర్తు" అనే అర్థము గలదు. ఇక్కడ కూడా నీవు ప్రకృతికి సంబంధించిన వాడివే అని అర్థం.

**2. సంప్రదాయము లేదా సాంప్రదాయము :-** సంప్రదాయములో ఆదాయం అనే పదం అంతర్గతంగా ఉంది. ఆదాయం అనగా వచ్చేది. అది ధనరూపములో ఉండవచ్చు, బంగారం రూపంలో ఉండవచ్చు. ఈ విధంగా అందరూ దాని గురించే ప్రాకులాడుచున్నారని కూడా తెలుసు. అయితే "సంప్రదాయము" అనే పదములో ఏ ఆదాయం ఉంది అనగా "స" అంటే జ్ఞానముతో కూడుకున్నది. "ప్ర" అనగా ప్రముఖమైనది, విశేషమైనది అనగా "జ్ఞానముతో కూడుకున్న ముఖ్యమైన ఆదాయమే" సంప్రదాయం. నీ తలకు దైవ సంబంధమైన జ్ఞానము తెలిస్తేనే అది సాంప్రదాయము అని అనుకోవలెను. కానీ ప్రపంచపరమైన లాభం చేకూర్చే పనులను సాంప్రదాయము అనరాదు.

**3. పాదరసము :-** రసము అనగా రుచి అని అర్థం. అందుకే భగవద్గీతలో 'నీటిలో ఉన్న రసాన్ని నేను' అంటాడు. మనం ఆహారం దేనినైనా తీసుకొనిన అందులో రుచి ఉండును. కానీ రుచి లేనిది జ్ఞానము ఒక్కటే. ఈ రసమునే బాహ్యంగా ఒక వస్తువులో చూపించారు. ఆ వస్తువు మొదట ఉండలాగ ఉన్ననూ, అది నేలపైన పడితే ఎన్ని ముక్కలైనా అగును గానీ గుండ్రముగానే ఉండును. మరల వాటిని కలిపితే కలిసి ఉంటుంది. దీనిని దేవుడు మాయకు

ప్రతిరూపంగా, నమూనాగా విడిచిపెట్టినాడు. నీ తలలో కూడా ఇటువంటి రసమే ఒకటుంది. గుణముల రూపంలో మాయ అనే రసం. మాయ నీకు ఎన్ని రూపాలుగానైనా, ఎన్ని భాగములుగా కనిపించాలనుకుంటే అన్ని భాగములుగా కనిపించును. కానీ దైవజ్ఞానము మాత్రం అలా చీల్చబడదు. మొదట ఏది ఉండునో చివరికి అదే ఉండును. రసము అంటే రుచి అని దానికి గుర్తుగా మాయకు గుర్తు అని తెలిసినది కానీ దానిముందు "పాద" అనే పదము కలదు. రసము అనే మాయ నీ తలలో ఉన్నది దానిని భగవంతుని పాదముల వద్ద పెడితే అది పోతుంది. అందుకే దానిని "పాదరసము" అని అన్నారు. భగవంతుని పాదములనుండి వచ్చిన జ్ఞానాగ్ని వలన, మాయ అనే రసం లేకుండా పోవును. అందుకు దానిని నమూనాగా బంగారాన్ని కరుచుకున్న పాదరసాన్ని తీయాలంటే దానిని వేడిచేస్తే పాదరసం బయటకు వచ్చును లేనిచో అంత విలువైన బంగారం వృథా అగును. అట్లాగే జీవుని తలలో ఉన్న మాయ అనే దానిని గురుపాద వేడిలో ఉంచకపోతే నీ జన్మ వృథా అగునని మనకు అర్థమైనది.

**4. వెంటక - వెంట్రుక :-** మన శరీరాలలో జీవులుగా ఉన్న మనం స్వంతంగా ఏ పనీ చేయలేము. మన శరీరములో (మధ్యాత్మ) ఆత్మ, జీవుని వెంట ఉండి కర్మానుసారం అన్ని పనులు చేస్తూ జీవులమైన మన చేత ఇష్టం ఉన్నా లేకపోయినా అనుభవింపజేస్తున్నది. మన వెంట ఉండి తన చైతన్యంతోనే మన జ్ఞానేంద్రియ, కర్మేంద్రియములతో పని చేయిస్తున్నదని తెలిపేందుకు నమూనాగా ఆత్మ స్థానమైన తలమీద వెంట్రుకలు పెట్టబడ్డాయి. ఎందుకనగా తలలో పీయూష గ్రంథి ఆత్మస్థానం కనుక అక్కడ అనగా తలపైన వెంట్రుకలు కలవు. పూర్వం వెంట్రుకలను వెంటకలు అని ఆత్మకు గుర్తుగా పలికేవారు. అందుకే మన శరీరంలో కళ్ళపైన, చెవులపైన,

ముక్కులో, చెవులపైన, గడ్డము మీద, మూతిపైన, చేతులక్రింద (బాహు మూలల యందు), చర్మముపైన ఆత్మకు గుర్తయిన వెంట్రుకలు కలవు గమనించుము. నీ వెంటనే ఉండి అన్నింటినీ నడిపిస్తున్నందుకు ఆత్మకు వెంట్రుక గుర్తుగా గలదని గమనించగలరు.

**5. వార-మాస-వత్సర :-** ప్రతీ జీవి కాలములో బ్రతుకుచున్నాడు. కాలము మనుషులను అనుసరించి, వార, మాస, సంవత్సరములుగా కలదు. అంటే "వార" అనగా తేడాగా, విభిన్నంగా అని అర్థము కలదు. ఈ కాలములో నివసించే జీవులు "వారాగా" ముద్ర కొట్టబడి ఉన్నారు. ఆ ముద్రనే "మూస" అంటాం. వారాగా మూసవేయబడి పుట్టినవాడు మనిషి. "మూస" అనగా ఆకారం, వత్సరం అంటే పుట్టడం. అయితే "మూస" అనే పదం ప్రస్తుతం "మాస"గా మారి, మాసము అయింది. నువ్వు వార, మూస, వత్సరములుగా పుట్టినావు అనేదానికి గుర్తుగా వారంలో, మాసంలో, సంవత్సరంలో నీవు ఉన్నావు. నీవు నీ ప్రక్క మనిషిని చూస్తే నీకు ఆయనకు వారా (తేడా) తెలుస్తుంది. కనుక వార, మాస, సంవత్సరములు ఎందుకున్నవో తెలిసింది కదా!

**6. ప్రభు-ప్రజ-భుజ :-** ఇచ్చట "ప్ర" అనేది విశేషమైన, ప్రముఖమైన అనే దానికి సంక్షిప్త అక్షరము. "భు" అనగా పుట్టనటువంటిది. స్వయంగా ఉండునది. జీవరాసులన్నీ పుట్టుచున్నవి కనుక "జ" అన్నాము. "జ" అనగా పుట్టుట అని అర్థము. "ప్రజ" అనగా విశేషము కలిగి పుట్టునటువంటివారు. మరి మనమందరం ప్రజలుగా ఉన్నాము. ప్రజలకు బీజదాత గలడు. కానీ ప్రభుకు బీజదాత లేడు. అయితే ఈ ప్రభు-ప్రజలో ఎవరు ఎక్కువ, ఎవరు తక్కువ అని తెలిపేందుకు ఒక గుర్తు పెట్టెను. అది ఏమనగా "జ" ను భరించేది "భు". దేవుడు జీవరాసులను భరిస్తున్నాడు. జీవరాసులు దేవున్ని

భరించలేదు. అటువంటి పద్ధతి తెలియటం కొరకు మన శరీరములో ఒక పేరు పెట్టి గుర్తు పెట్టెను. మనము దేనినైనా మోయుచున్నామనుకోండి మనమేమంటాము, 'భుజస్కంధమలపై మోయుచున్నాము' అని అంటాము. అనగా "భు", "జ" ను భరిస్తున్నది. అందుకే మనము "జబు" అనటం లేదు "భుజ" అంటున్నాము అనగా పుట్టనటువంటివాడు పుట్టినటువంటి వాడిని మోయుచున్నాడని "భుజ" అన్నాము. భుజము అనే పదపూర్తికి "ము" అనే అక్షరం వాడాము.

**7. ఆరాధన :–** దేవున్ని తెలుసుకునేందుకు పాటించే పద్ధతులనే "ఆరా" తియ్యటం అని అంటాము. అలా "ఆరా" తీసి "జ్ఞానం" అనే ధనం లభించకపోతే అది వ్యర్థమవుతుంది. దానినే ఆరా+ధన=ఆరాధన అనాలి. ఈ జ్ఞానం అనే ధనం సంపాదించటం కొరకు ఉపాయాలను ఆరాతీసిన తరువాత యోగం చేయటం ప్రారంభించాలి. ఆరాధన అనునది యోగాన్ని (బ్రహ్మయోగం లేదా కర్మయోగం) ఆచరించుటకు మార్గదర్శి మాత్రమే! ఇదీ మనం ప్రతీరోజూ వాడే "ఆరాధన" అనే పదంలో అసలైన అర్థం.

**8. ముత్తైదవ :–** మనమందరం పరమాత్మను చేరేందుకు ఎన్నవ తరగతిలో ఉన్నామో ఆలోచించాలి. పరమాత్మను చేరేందుకు మొత్తం నాలుగు తరగతులు గలవు. నాలుగు తరగతులు దాటి ఐదవ తరగతికి వెళితే మరి తిరిగి జన్మింపము, ఎందుకనగా! అదే మోక్షస్థితి. ఒకటవ తరగతి తామసము నుండి, రెండవ తరగతి అయిన రాజసము దగ్గరకు వచ్చి, అక్కడ నుండి మూడవ తరగతి అయిన సాత్వికము వద్దకు చేరి, అక్కడ నుండి నాల్గవ తరగతి అయిన యోగమునందు ఆత్మస్థానానికి చేరితే ఆ తరువాత ఐదవ తరగతి స్థితే మోక్షస్థానము. ఆ మోక్షస్థానములో మనందరినీ భరించేవాడు భర్తకలడు. ఆయనే పరమాత్మ, పరమేశ్వరుడు, పరమపిత. ఇక్కడ "ముత్"

అంటే కోరుట, లభింపచేసుకునేందుకు ప్రయత్నంగా తీసుకుంటే తామసం, రాజసం, సాత్వికం, యోగమను నాల్గింటినీ దాటి ఐదవ స్థానాన్ని కోరువాడు అని తెలియజేసేందుకు ముత్+ఐదవ=ముత్తైదవ అనే పదం ఉంది. లింగబేధం లేకుండా అందరికీ వర్తించే పదం ఇది. కానీ బాహ్య అర్థంలో ఐదోతనం అనగా ప్రపంచ భర్తలనే అర్థంగా తీసుకుని భర్తను కలిగి ఉన్న స్త్రీలను మాత్రం ముత్తైదవ అనటం మూర్ఖత్వం కాదా ఆలోచించండి!

**9. నాలుక :-** దేవుడు తన సృష్ఠిలో అన్ని శరీరములందు కొన్ని భాగములకు దైవికమైన అర్థం వచ్చే విధంగా వాటికి పేర్లు ఇవ్వటం జరిగింది. మన భాషలోనే వాటి అర్థాలను మన జ్ఞానంతో తెలుసుకుంటామని ఉంచాడు. నాలుక అనే పదాన్ని విడదీస్తే న+అలుక=నాలుక అగును. ఇచ్చట 'అలుక' అనగా భయము అని అర్థము ఒకటి యున్నది. అందుకే మన పౌరాణిక పద్యములో "అలుగటయే యెఱుంగని అజాత శత్రువే అలిగిననాడు" అను పద్యములో కూడా అలుక అనగా భయము, కోపము అని అర్థము కలదు. మాట్లాడే నాలుకకు భయం ఉండదు. నాలుక అనే భాగాన్ని పరికించి చూసిన అది మీద పదహారు, క్రింద పదహారు పండ్లమధ్య, నోటియందు ఉన్నది. అనగా దానికి ప్రమాదం ప్రతీ పన్ను నుండి పొంచి ఉన్నది కానీ అది భయపడదు. కనుక న+అలుక అని అన్నాము.

**10. నరము-నరం :-** మన శరీరాలలో నరముల యొక్క పాత్ర ఎంత ఉన్నదో అందరికీ తెలిసిందే. అయితే నరము అనే పదమును విడదీసిన న+రం. ఇచ్చట "న" అనగా కాదు, లేదు అని అర్థం కలదు. "రం" నాశనమునకు బీజాక్షరముగా కలదు. నరం అనగా నాశనము లేనివాడు, నాశనరహితుడు అని అర్థం వచ్చుచున్నది. నాశనరహితునిగా ఆత్మయే కలదు. దానినే అక్షరుడు అని భగవద్గీతలో శ్రీకృష్ణుడు చెప్పెను. ఆయన

అందరి శరీరాలలో ఉండి నరములు అను వ్యవస్థ ద్వారా మనల్ని కదిలిస్తున్నాడు. అందుకే నరం అని ఆ అవయవములకు పేరు పెట్టడం జరిగింది.

**11. పంచాయతి :-** పంచ+ఆయతి=పంచాయతి అగును. ఇచ్చట ఆయతి అనగా ఆవరణకు లోబడి ఉండునది అని అర్థం. పంచ అనగా ఐదు అని అర్థం. ఇచ్చట ఐదు అనగా అగ్ని, గాలి, నీరు, భూమి మరియు ఆకాశము. ఐదు అను పంచభూతముల ఆవరణలో ఉండునది పంచాయతి. అది ఏమి అని ఆలోచించిన అది మన శరీరమే. అనగా ప్రకృతికి లోబడి చెప్పేదే పంచాయతి.

**12. ధర్మపత్ని :-** భరించేవాడు జీవుడైతే భరించబడునది ఏమికావాలి ధర్మము కావలెను. భరింపబడునది పత్ని అయినప్పుడు, ఆచరించవలసినది ధర్మమైనప్పుడు, ఆచరించువాడు పతి అయిన జీవుడైనప్పుడు, ప్రతీ జీవునికి ధర్మపత్ని అవసరం అని తెలుస్తున్నది. జీవుడు స్త్రీ శరీరంలోనైనా, పురుష శరీరంలోనైనా పురుషవాచకంతోనే పిలిచెదరు. చనిపోయిన శవం ఆడైనా, మగైనా అందులో జీవుడు పోయాడని పురుషవాచకం గానే చెప్పుట వినియే ఉందురు. కనుక ధర్మపత్ని అనే పదం ప్రపంచజ్ఞానంలో స్త్రీలకే వాడటం విడ్డూరం కాదా?

**13. కర్తవ్యం-కర్తవ్యయం :-** ఇది కర్మయోగ రహస్యం తెలుపు పదము. మనం మరొక విధంగా వాడుచున్నాము. ఏ పని అయినా మన శరీరం ద్వారా మనం సంపాదించుకున్న కర్మ (పాపం, పుణ్యం) ద్వారా జీవులైన మనల్ని మన శరీరాల ద్వారా మన శరీరంలో ఉండి నడిపించువాడు ఆత్మగా ఉన్నాడు. కానీ అది తెలియక ప్రతీ క్రియను మనమే చేశామనుకొని 'కర్తను

నేనే' అని భ్రమించి "అహం" కు గురియై ఆగామి కర్మను సంపాదించు కుంటున్నాము. అయితే శరీర నిర్మాణం సూక్ష్మంగా తెలిసి "కర్తను నేను" అనే దాన్ని "వ్యయం" చేస్తే ఖర్చు చేసేస్తే, లేదా తీసివేస్తే అప్పుడు కర్తగా నీవు వ్యయం అగుదువు అనగా మైనస్ అగుదువు. అప్పుడు నీకు ఆగామికర్మ రాదు. కర్తగా నీవు వ్యయం అయిపోతే నీవు కర్తవ్యయముగా ప్రవర్తించినట్లు. అయితే ఆ పదంలో "య" అనే అక్షరము కాలక్రమంలో లేకుండా పోయి కర్తవ్యముగా మిగిలి బాధ్యత అనే అర్థంలో దానిని వాడేస్తున్నాం.

**14. స్వప్నము :-** స్వప్నము అనగా "స్వంతమై ఉన్నది లేకుండా పోవునది." స్వ=స్వంతము ప=ఉన్నది, న=లేకుండా పోవునది, మొత్తం స్వ+ప+న=స్వప్న అయినది. పదము పూర్తి అగుటకు "స్వప్నము" అని అన్నారు.

**15. సహోదరుడు :-** ఈ పదమును విడదీసిన సహ+ఉదరుడు అగును. అనగా నీతో పాటు నీ పొట్టలో కూడా ఉండేవాడు అనే అర్థమే ఆ పదములో గలదు. నీతోపాటు పుట్టేవాడు అని అర్థమొచ్చేటట్లు "జ" అనే పదము అందులో లేదు. నీతోపాటు నీ పొట్టలో ఉండేవాడు ఎవరనగా? ఇంకెవరు? జ్ఞానరీత్యా జీవుడైన నీకు శక్తినిచ్చే ఆత్మయే. **"అహం వైశ్వానరో భూత్వా ప్రాణినాం దేహ మాశ్రితః"** అని శ్రీకృష్ణుడు చెప్పాడు. అంటే "నీ పొట్టలో వైశ్వానరునిగా (ఆత్మగా) ఉండి ఆహారమును జీర్ణము చేయుచున్నాను'' అని చెప్పలేదా!

**16. హరికాలు-హరచేయి :-** ఇప్పుడు మనం చెప్పుకుంటున్న అర చేయి "హరచేయి"గా పూర్వం ఉండేది. అదే విధంగా అరికాలు "హరికాలు" గా ఉండేది. కాలగమనంలో అవి రూపాంతరం చెందినవి. **'హరి'** అనగా **పాలించువాడు** అని అర్థం. **"హర"** అనగా **నాశనం చేసేవాడు** అని అర్థం.

అందుకే ఏదైనా నాశనం చేసేది చేతితోనే చేస్తాం. అంటే నాశనం చేసేవాడిని పాలించేవాడిని నీలో ఉన్నానని చెప్పేందుకు ఆ పదములు కలవు. రెండు చేతులు జోడించిన తగ్గు, రెండు చేతులమధ్య ఏర్పడును. రెండు కాళ్లలో కూడా తగ్గులు కలవు. పాదములు తడితో నేలపై ఉంచిన ఆ తగ్గు కనిపించును. చేతులలోనైనా, కాళ్లలోనైనా ఆ తగ్గులు పరమాత్మకు చిహ్నముగా ఉన్న లింగాకృతి ఏర్పడుట పరిశీలించుము.

**17. పుస్తకము - గ్రంథము :-** అందరూ పుస్తకము, గ్రంథము రెండూ ఒకటే అనుకుందురు. ఎక్కువ పేజీలు ఉంటే గ్రంథమనుకుందురు. కానీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులవారు ఏమి చెప్పారంటే మస్తకము నుండి పుస్తకము వస్తుంది. ఆ పుస్తకములో ప్రకృతి జ్ఞానమే ఉండును. గ్రంథము అనగా దేనినైతే చదివినచో కన్నీటి గ్రంథులు ఉత్తేజమై ఆనందభాష్పములు వచ్చి పరవశించునో, అనగా గ్రంథిని ప్రేరేపించేదే గ్రంథము అనగా పరమాత్మ జ్ఞానాన్ని చెప్పేదే గ్రంథము. మిగతావి పుస్తకాలే.

**18. ఉపనయనం :-** నయనం అనగా కన్ను అని అర్థం. మనిషికి రెండు కళ్ళున్నాయి. రెండింటిని నయనములనియే అంటాము. అయితే ఒక దానిని కూడా ఉపనయనమని అనము. ఉపనయనమనునది కూడా చూపు గల కన్నే గానీ ముఖానికున్న రెండు కన్నులలాంటిది గాదు. ఉప అనగా వేరొకటి అని అర్థం చేసుకోవలెను. కొందరన్నట్లు కన్నులతో చూచిన దృశ్యమును మనో నేత్రముతో చూడటము ఉపనయనముతో చూచినట్లు కాదు. ఉపనయనము ప్రపంచ ఇంద్రియములకు సంబంధములేని విషయమును చూపగల్గును. ఉపనయనము దేశము కాని దేశమైన ఉపదేశమును చూపునది ఉపనయనము. ఉపనయనము ద్వారా ఉపదేశమైన

ఆత్మ స్థలము తెలియబడును. ఆత్మ దృష్టి అయిన ఉపనయనమును గురువుతోనే కల్గించుకోవాలి. ఈ విధంగా ఆత్మతో నివాసముండి యోగము చేయుటే ఉపవాసము. అప్పుడు పరమాత్మలో కలిసి మోక్షము కల్గును.

**19. రాత్రి - పగలు :-** భూత, భవిష్యత్, వర్తమానములైన మూడు కాలములను "త్రి" అనీ, ఆ మూడు సహజముగా జీవరాసులకు లేని సమయమును "రాత్రి" అనుట జరుగుచున్నది. 'త్రి' అనగా మూడు. 'రా' అనగ రహితము, రహితమనగా లేనటువంటిదని అర్థము. త్రి గుణములు లేనిది రాత్రి. ఇటువంటి విశేష అర్థమునిచ్చు పదము హిందీ, సంస్కృత భాష యందు కూడా భాషా బేధము లేకుండా ఉచ్ఛరించబడుచున్నదని తెలియాలి. కామ, క్రోధ, మత్సరము అను గుణములచేత ప్రతి ఒక్కని జీవితములోనూ శత్రుత్వము (పగలు) ఉండనే ఉన్నవి. కావున గుణముల ప్రభావము వలన ప్రారంభింపబడే మెలుకువ కాలమును "పగలు" అని పెద్దలు పేరిడినారు.

**20. పంచ అక్షరి :-** పంచ+అక్షరి అనుదానిలో పంచ అనగా ఐదు, అక్షరి అనగా నాశనము కానిది (కానివాడు) అని అర్థం. అయితే ఈ ఐదేంటో చూద్దాం. ప్రకృతిలో ఐదు భాగములైన ఆకాశము, గాలి, అగ్ని, నీరు, భూమికి ఐదు బీజాక్షరములు కలవు. అవి వరుసగా న=ఆకాశము, మ=గాలి, శి=అగ్ని, వా=నీరు, య=భూమి. మొత్తం కలిపితే నమశివాయ యగును. అయితే అక్షరి అనగా నాశనము లేనిది. మొత్తం కలిపితే "పంచములైన నమశివాయకు నాశనము కానిది" అని అర్థం వచ్చును. మనమందరం పంచభూతముల వలన నాశనం అవవచ్చును. కానీ పంచభూతములకు నాశనము కాని పంచ అక్షరి ఎవరనగా దేవుడే.

'దేవుడొక్కడే నాశనము కానివాడు' అని తెలిపేందుకు దైవమును **"ఓం"** అనే బీజాక్షరముతో పూర్వపు పెద్దలు, ఏమి నాశనము కాదో తెలిపేందుకు, పంచభూతముల బీజాక్షరములైన నమశివాయ ముందు ఓం ను చేర్చి పంచమునకు నాశనము కానిది ఓం అని "ఓః నమశివాయ" అని అన్నారు. ఇప్పుడు మనం దానిని ఏ రూపంలో వాడుకుంటున్నామో చెప్పనక్కరలేదు అని అనుకుంటాను.

**21. అవధూత :-** అవధులులేని పరమాత్మ యొక్క సమాచారము తెల్పువాడే అవధూత. అంతేగానీ కాషాయాలు బిగించి, గడ్డాలు పెంచి, తిక్కగా తిరిగేవారు అవధూతలు కారని అర్థం చేసుకోవచ్చు.

**22. షట్గోప్యం :-** ఈ పదం మరీ దారుణంగా రూపాంతరం చెంది శఠగోపం లేదా శఠకోపం, లేదా శఠారిగా మారి అర్థహీనమై పోయినందుకు విచారిస్తున్నాను. ఇది దేవాలయములో టోపీలాంటి ఆకారాన్ని తలమీద పెట్టి పూర్వము "షట్గోప్యం, షట్గోప్యం" అని రెండుసార్లు చెప్పి పూజారులు, జ్ఞానులు పెట్టేవారు. ఈ పదాన్ని విడదీస్తే షట్ అనగా ఆరు, గోప్యం అనగా రహస్యం అని అర్థం. నీ తలలో ఉన్న అరిషట్ వర్గమైన కామ, క్రోధ, లోభ, మోహ, మద, మత్సరములను ఆరు శత్రుగుణములను గోప్యంగా నీ తలలోనే ఉంచేసుకో బయటపడనివ్వకు అని ఒకసారి భక్తుని తలకు ఆనించి, అదే విధంగా మిత్ర షట్ వర్గమైన దాన, దయ, ఔదార్య, వైరాగ్య, వినయ, ప్రేమలను కూడా గోప్యంగా ఉంచుకో అని రెండవసారి "షట్గోప్యం" అని ఆ టోపీలాంటి ఆకారాన్ని భక్తుల తలపై ఆనించేవారు. అప్పుడు గుణాతీతుడవు అగుదువన్న సమాచారము ఆ క్రియలో ఉండగా, అది ఇప్పుడు ఏ కారణమై చేయుచున్నారో ఎవరికి వారే ఆలోచించుకోండి.

**23. ఊరు ఎఱిగింపు :-** ఊరు ఎఱిగింపు అనే పదం ఊరేగింపుగా మారింది. ఊరులోని వారందరికి దేవుని జ్ఞానాన్ని తెలిపే నిమిత్తమై దేవుని ప్రతిబింబమును ఊరులోని వీధులన్నియూ త్రిప్పెడి వారు. అన్ని వాహనము లలో దేవున్ని ఊరేగించడములో అన్ని శరీరములలో దేవుడు సారథిగా ఉన్నాడని తెలుపు నిమిత్తమే వాహనములలో దేవుని ఊరెరిగింపు కార్యక్రమం ఉన్నది.

**24. వ్యయసాయం - వ్యవసాయం :-** వాస్తవంగా పంటలు పండించే పద్ధతిని మనం వ్యవసాయంగా పిలుస్తున్నాము. కానీ పూర్వం ఈ పదం వ్యయసాయంగా ఉండేది. వ్యయము అనగా ఖర్చు. సాయము అనగా తోడ్పాటు, సహాయం అని అర్థం. అనగా ఒక బస్తా గింజలను (విత్తనాలను) ఖర్చుచేస్తే 30 బస్తాలు సహాయం లేదా సాయం పొందగలడు అనే ఉద్దేశ్యంతో ఆ పద్ధతిని 'వ్యయసాయం' అన్నారు.

**25. తలంబరములు :-** తలంబ్రాలుగా మారి ఈ పదం మనముందు ఉన్నది. దీని అసలు రూపం తల+అంబరము. అనగా పెళ్ళి అనే పవిత్ర కార్యంలో పెళ్ళికొడుకు, పెళ్ళికూతురు వారి తలలోని ఉండే జ్ఞానాన్ని తద్వారా నిరాకారుడైన, అంతటా వ్యాపించిన ఆకాశాన్ని గుర్తుచేసుకుని, ఆకాశము అనే దేవుని జ్ఞానము తలలోకి చేరడం అనే అర్థం వచ్చేటట్లు, అంబరము నుండి తలలోకి చేరే జ్ఞానం అని తలంబరములు అని చెప్తూ జ్ఞానచిహ్నమైన బియ్యాన్ని తలలమీద వేసుకుని నాకున్న జ్ఞానం నీతో పంచుకుందును అని తెలిపే ప్రక్రియే తలంబరములు పోసుకొనుట. కానీ ఆ అర్థంతో మనం ఈ రోజు ఆచరిస్తున్నామా అలోచించండి.

**26. ప్రార్థన :-** ఆ పదంలో ప్ర+అర్థన=ప్రార్థన. ప్రముఖమైన దేవుని

జ్ఞానాన్ని గురువు వద్ద అర్థించేదే ప్రార్థన. మోక్షము కొరకు దేవున్ని అర్థించేదే ప్రార్థన.

**27. ధర్మవరుడు :-** ధర్మమును వరించేవాడు లేదా ధర్మాన్ని ఆచరించే వాడని అర్థం. కానీ ఆ పదం ధర్మపరుడుగా వాడుచున్నాము. ధర్మపరుడు అనగా ధర్మమునకు పరముగా ఉండేవాడు అనగా ధర్మాన్ని ఆచరించని వాడని అర్థం. పరదేశి అనగా మన దేశం కానివాడిని పరదేశి అన్నట్లు ధర్మపరునిగా అర్థం చెప్పుట ఎంతవరకు సమంజసం!

**28. విగ్రహ :-** విశేషముగా గ్రహించుకునేది విగ్రహము.

**29. ప్రతిమ :-** దేవుని ప్రతిరూపముగా ఉండే శిల్పాన్ని ప్రతిమ అందురు.

**30. ఆకలి :-** నాశనముతో కూడుకుని ఉన్నది. బ్రతికున్నంత వరకు శరీరములలో ఇది గలదు.

**31. గీత :-** గీత అనగా హద్దు. భగవంతుడు హద్దు ఏర్పరచి చెప్పిన జ్ఞానమే భగవద్గీత.

**32. స్వాగ్రము :-** ఈ పదం ఇప్పుడు స్వర్గముగా ఉంది. కానీ అది పూర్వము స్వాగ్రముగా ఉన్నది. స్వ అనగా స్వంత అని "అగ్ర" అనగా కర్మచక్రములో అగ్రస్థానములో యున్న పుణ్యమును అనేక సుఖాలరూపంలో మనిషి అనుభవించడం జరుగుచున్నది. వాడు చేసుకున్న పుణ్యమును వాడే స్వయానా అనుభవించుచున్నాడు. కాబట్టి అటువంటి పుణ్యఫలమును అనుభవించడమునకు ప్రత్యేకమైన పేరు పెట్టారు. అగ్రమున ఉన్న పుణ్యమును స్వయముగా అనుభవించడమును గుర్తు చేయుచూ "స్వ+అగ్రము" అను రెండు శబ్దములను కలిపి "స్వాగ్రము" అని అనడం జరిగినది.

**33. నరకము :-** రకము అను పదము ముందర "న" అను అక్షరమును ఉపయోగించడం వలన ఒక రకము కాదు అని అర్థము వచ్చుచున్నది. పాపమును కష్టముల రూపములో, హింసల రూపములో అనుభవించువాడు తన మాటలతో ఇతరులకు చెప్పునప్పుడు "నేను ఒకరకమైన కష్టాలను అనుభవించలేదు. చెప్పుకుంటే తీరనన్ని బాధలను అనుభవించాను" అని అంటున్నాడు. ఒక రకము కాదు నానారకాలు అనే అర్థమే న+రకము= నరకములో కలదు.

**34. సత్తు :-** సత్తు అనగా బలము, శక్తి అని అర్థం. మన శరీరాలలో ఏ భాగమైనా ఆ శక్తిని (ఆత్మ శక్తి) కోల్పోతే ఆ భాగములో సత్తుపోయింది అని అనేవారు. చివరకు ఆ పదము చచ్చిపోయింది అనీ, చచ్చుపోయిందనే మాటలుగా మారిపోయినది.

**35. ఆలిబొట్టు :-** ఎల్లప్పుడు ప్రకృతి అనునది పరమాత్మ ఆధీనంలో ఉందని తెలుపునిమిత్తమే పెళ్ళిరోజు పురుషుడు స్త్రీ మెడలో ఒక తాడును ముడివేయుచున్నాడు. గుర్తును బొట్టు అనుట కూడా గలదు. ఆధీనమునకు సూచన కావున దానిని "ఆలిబొట్టు" అని అనెడివారు. కాలక్రమమున ఆలిబొట్టు తాళిబొట్టుగా మారినదని గ్రహించవలెను.

**36. కొడుకు :-** పెళ్ళి తర్వాత పుట్టినింటిలో కొడుకు కొడుకుగానే ఉంటాడు. ఇంటికి వచ్చిన అమ్మాయి మాత్రం కోడలు అని క్రొత్త పేరు కల్గి యుంటుంది. కొడుకు ఏకవచనముగానే ఉన్నది. కోడలు బహువచనములో ఉన్నది. శరీరములోని గుణములతో జీవుడు కలిసిపోవుచున్నాడు. కావున కలిసిపోవు వానిని లేక కూడిపోవు వానిని ఏకవచనముతో కొడుకు అని, అలాగే గుణములు జీవున్ని తనలో కలుపుకొనుచున్నవి కనుక బహు

వచనముతో కోడలు అన్నారు. కొడుకు అనగా కూడువాడు, కోడలు కూడబడునదని అర్థము. కూడువాడు జీవుడు, కూడబడునవి గుణములు అని జ్ఞానరీత్యా అర్థము.

**37. స్వగతము - స్వాగతము :-** జీవుడు గతించిన తరువాత పొందు మోక్షస్థితిని గూర్చి తెలుపు పదమే స్వగతము. స్వంతదైన మోక్షం పొందే స్థితి అని అర్థం. దీనినే వ్యక్తిగత విషయాలు అని కూడా అందుము. పూర్వం మోక్షస్థితి చేరేందుకు చెప్పుకునే జ్ఞానవిషయములు చర్చించు ప్రదేశం వద్ద **"స్వగతం"** అని వ్రాసి ఉంచి చర్చను ప్రారంభించేవారు. అది చూసి మోక్షాసక్తి లేని కొందరు పదానికి అర్థం తెలియక ఏదైనా ప్రారంభించేముందు ఆ విధంగా వ్రాయాలని తలంచినవారై "స్వా" అని దీర్ఘం కూడా పెట్టి "స్వాగతం" అని వ్రాసి "ఆహ్వానం" అనే పదానికి బదులుగా వాడేస్తున్నారు.

**38. జాపథకము :-** ఈ పదం ఇప్పుడు జాతకంగా మారింది. జాపథకము అనగా "పుట్టినపుడే పథకము (ముద్ర) వేయబడి పంపబడెను" అని అర్థం. పుట్టినప్పుడే తన జీవితకాలం అంతా ఇట్లాగే బ్రతకాలని, వాడు సంపాదించిన ప్రారబ్ధకర్మ పథకము వేయబడి, భూమి మీద ఎవరైనా పుట్టుదురు అని తెలిపేదే జాపథకము. అది మనముందు అర్థహీనమై "జాతకం"గా మారి పోయింది.

**39. దశహర - దసర :-** పది ఇంద్రియాల ద్వారా సంపాదించిన కర్మను హరించుకోవడము అనే సందేశము దశహర అనే పదంలో కలదు. అనగా దైవజ్ఞానం ద్వారా జ్ఞానేంద్రియ - కర్మేంద్రియముల ద్వారా సంపాదించిన కర్మను నాశనము చేసుకునే పండుగే దశహర. ఆ పదము ఇప్పుడు దసరా, దశరా గా మారిపోయింది.

**40. ద్వాపర :-** ద్వా అనగా రెండు, అనగా జీవాత్మ (జీవుడు), జీవాత్మ (క్షరుడు) కు శక్తినిచ్చి నడిపించి శరీరమంతా వ్యాపించిన ఆత్మ (అక్షరుడు), వీరిద్దరికీ పరముగా ఉండి సాక్షిగా ఉన్నవాడు పరమాత్మ (పురుషోత్తమ). ఈ అర్థంతో మనం "ద్వాపర"ను అర్థం చేసుకోగలమా?

**41. నమాజ్ - నమాజ :-** ఇందులో "న" అనగా వద్దు అనీ, "మా" అనగా "నాకు" అనీ, "జ" అనగా జన్మ అని అర్థం. అనగా "నాకు జన్మ మరి వద్దు. నీలో ఐక్యం చేసుకో" అని అర్థం కనిపించి, అన్ని మతములలోను సారాంశము ఒక్కటే అని, తెలుగు భాష 'దైవభాష' అనేందుకు తార్కాణంగా లేదా?

**42. అల్లాహ్ :-** "ల్లాహ్" అనగా అవధి అని, హద్దు అని, అర్థం. 'అల్లాహ్' అనగా అవధులు లేనివాడని అర్థం కనిపించే తెలుగు భాష ప్రాముఖ్యత కనిపించటం లేదా?

**43. సంక్రాంతి :-** "సం" అనగా మంచిది, జ్ఞానము కలది అని, దానిని పొందుటకై అజ్ఞానంతో పోరాటం చేయాలని "క్రాంతి" అనే పదము తెలుపుచున్నది. సంక్రాంతి అనగా అర్థమయినట్లే కదా! ఈ అర్థంతో మనం ఆ పండుగను జరుపుకుంటున్నామో, ప్రపంచ అజ్ఞానంలో మరింత కూరుకు పోతున్నామో ఆలోచించండి.

**44. భోగిమంటలు :-** భోగములు అను కట్టెలను కాల్చి నేను యోగిగా మారుదునని కర్మలు అనే కట్టెలు తెచ్చి, జ్ఞానమనే అగ్ని ద్వారా దహింపజేసి, తద్వారా యోగినై, అజ్ఞానము మీద పోరాటం చేస్తానని సంక్రాంతి పండుగకు ముందురోజు భోగిమంటలు వేసి ఆ ప్రయత్నాన్ని మరునాటి నుండి ప్రారంభించినందుకు గుర్తుగా సంక్రాంతి పండుగను పెద్దలు పెట్టగా, ఈ

రోజు ఆ అర్థముతో భోగి, సంక్రాంతి పండుగలను జరుపుకుంటున్నామా! మరింతి భోగాలలో కూరుకుపోయి కర్మను (పాప, పుణ్యములను) సంపాదించుకుంటున్నామేమో ఆలోచించండి.

**45. రంగడు :-** "గ" అంటే గతులు అని చావు, పుట్టుకల గతులు లేకుండా చేయు వాడు "రంగ" అని మనకు అర్థమయిందా! ఇచ్చట "రం" అనే బీజాక్షరము, "నాశనము" అనేదానికి వాడబడింది.

**46. ఉద్యోగం :-** ఉద్+యోగము=ఉద్యోగము. ఉద్ అనగా గొప్పది. మంచిస్థితి కల్గినది అని అర్థం. ఈ ప్రపంచంలో దేవున్ని పొందే జ్ఞానం తెలుసుకుని ఆయనలో కలవడం దానినే యోగము అంటాము. మరి ఈ రోజు ఈ పదము అలాగే వాడుచున్నామా?

**47. అపౌరుషము :-** పురుషత్వము లేనిది అనగా పురుషుడైన పరమాత్మకు సంబంధించనిది ఏదైనా అపౌరుషమే అగును. అప్పుడు అది ప్రకృతికి సంబంధించిన విషయమే అగును. ప్రకృతి విద్యలన్నీ అపౌరుషములే అనే భావం ఉండగా, అపౌరుషము అనగా పురుషునిచే వ్రాయబడనివి అని చెప్పుటకు "వ్రాయుట" అను అర్థంవచ్చు అక్షర సముదాయం "అపౌరుషము" అనే పదంలో ఉన్నదా! మీరే ఆలోచించండి.

**48. జగద్గురువు :-** ఏ సమాచారమైతే చెప్తే అది జగత్తు అంతా వర్తింప చేయదగునో, వర్తించునో ఆ విషయాలను చెప్పిన వారినే జగద్గురువు అనాలి అంతేగానీ శిష్యులు ఎక్కువగా ఉన్నవారు జగద్గురువు కారు. జగద్గురువుకు శిష్యులే ఉండరని తెలియండి. శ్రీకృష్ణుడు జగద్గురువే అయినా ఆయనకు ఎంతమంది శిష్యులు ఉన్నారో లెక్కించండి చూద్దాం. ఎందుకంటే ఆయన ఏర్పరచిన హద్దు లేదా గీత భగవద్గీత. జగమంతా సరిపోయే, ఒప్పుకునే, అంగీకరించే సమాచారం చెప్పువాడే జగద్గురువు.

**49. దిగంబరులు :-** అంబరము నుండి అనగా ఆకాశము నుండి దిగబడిన వారు దిగంబరులు. అనగా గ్రహములు, భూతములు, మహా భూతములు అని అర్థం. దేవుని పరిపాలనలో భాగంగా ఆకాశమునుండి దిగబడిన వారే దిగంబరులు.

**50. ఏకత-ఏకాగ్రత :-** ఏకత అనగా ఒక్కటి అనీ, ఏకాగ్రత అనగా ఒకటికంటే పైన ఉన్నది అని అర్థం. ఒకటి కంటే పైన ఉన్నది "సున్న" (0) అగును అనగా శూన్యం అని అర్థం. అనగా శూన్యం దేవునికి గుర్తు. ఎందుకనగా "గగనమ్ శూన్యమ్, శూన్యమ్ దైవం". నిరాకారుడైన దేవున్ని నీవు తెలియాలంటే నీ మనస్సు శూన్యస్థితికి రావాలని ఏకత నుండి ఏకాగ్రతకు చేరాలని సందేశం, ఆ పదంలో ఉంటే ఏక+అగ్రత అని విడదీయక ఒక్క దానిపైనే ధ్యాస ఉంచడం అనే అర్థం చెప్పుకోవటం సమంజసమా!

**51. వ్యక్తమానకాలము - వర్తమానకాలము :-** కాలములు మూడు విధములు. అవి భూతకాలము, వ్యక్తమానకాలము, భవిష్యత్‌కాలము. భూతకాలం జరిగిపోయిన కాలాన్ని, భవిష్యత్‌కాలం తర్వాత జరుగబో కాలాన్ని సూచించును. ఈ రెండూ ప్రస్తుతం మనముందర కనిపించవు. కానీ ప్రస్తుతం జీవులకు జరుగుచున్న, సంభవిస్తూ, అనుభవిస్తున్న కాలము వ్యక్తమవుతున్నది. కనుక అర్థవంతంగా వ్యక్తమాన కాలమనే అనాలి, అంతేగానీ వర్తమాన కాలం అనడములో ఏమర్థముందో మీరు చెప్పండి!

**52. వ్యాపరి-వ్యాపారి :-** ఈ జగమంతా అణుఅణువునా వ్యాపించేవాడు దేవుడు. అటువంటివాడికి "వ్యాపరి" అను బిరుదును ఇవ్వవచ్చును, కానీ ఈ రోజు ఆ పదం క్రియాసూచకమై వ్యాపారి, వ్యాపారం అయి వస్తువులు అమ్ముకునే వాడికి ఆపాదించాం.

**53. దరిదాపు నారాయణ :-** "దరి" అనగా దగ్గర అని అర్థం, "దాపు" అనగా దూరం అని అర్థం. దేవుడు నీవనుకుంటే నీకు దూరంగానైనా ఉండగలడు లేక దగ్గరగానైనా ఉండగలడు. నారాయణుడు అనగా దేవుడు అంతటా ఉన్నవాడు అని అర్థం. దరి, దాపు లేకుండా అంతటా ఉన్నవాడు దేవుడు అని చెప్పుటకు "దరిదాపు నారాయణ" అని పూర్వపు పెద్దలు చెప్తే దానిని "దరిద్రపు" అని మార్చేసి, పేదతనానికి మారుగా దానిని మార్చివేసి 'దరిద్రపు నారాయణ' అని అంటున్నారు.

**54. నిదర్శ-నిరూప :-** దేవుడు కనిపించడు "నిదర్శుడు". ఎందుకంటే రూపము ఉండదు కనుక "నిరూప" అని అనాల్సివచ్చింది. అంటే దేవుడు నిరూప-నిదర్శ. అటువంటి పదాల్ని ఎట్లా వాడుచున్నాము. "నీవు దేవుడవైతే నిదర్శనం చూపించు" అని అడిగే అజ్ఞానంలో ఉన్నాం. మొదటికే ఆయన నిరూప అయితే నీకు దర్శనం ఎట్లా ఇస్తాడు? కాబట్టి ఆయన నిదర్శనుడు-నిరూపుడు.

**55. కామార్థ-ధర్మమోక్షములు :-** ఈ వరుసే పూర్వం ఉండేది. ఆశ ఉంటే ధనం లభిస్తుంది. దేవుని ధర్మం తెలియటం వలన మోక్షం లభిస్తుంది. ధర్మం అనగా దానంగా అర్థం చేసుకోరాదు. ధర్మం అనగా దేవుని చేరే మార్గమే ధర్మములు. అవి బ్రహ్మవిద్యా శాస్త్రంలో గలవు. వాటి వలన దేవుడు తెలిస్తే ప్రాప్తించేది మోక్షం (విడుదల). అంతే గానీ దేవుని ధర్మములు తెలియటం వలన డబ్బు వస్తుందని చెప్పటం, కోరికలు లేదా కామము వలన మోక్షం వస్తుందని చెప్పడం ప్రతిభ అనిపించుకోదు. సరైనది కాదు.

**56. తల్లి-తండ్రి-గురువు-దైవం :-** తండ్రిని పరిచయం చేసేది తల్లి. చిన్నప్పుడు వీడు మీ తండ్రి అని ప్రతీసారి చెప్పి, తండ్రితో బంధాన్ని

ఏర్పరచేది తల్లి. అట్లాగే దేవుడు ఇట్లా ఉంటాడు, ఆయనను చేరాలంటే ధర్మములు ఇవి అని తెలిపేవాడు గురువు. అనగా తల్లి వలన తండ్రి తెలియబడితే, గురువు వలన దైవం తెలియబడునని పూర్వపు పెద్దలు తల్లి–తండ్రి, గురువు – దైవం అని చెప్పగా, గౌరవించే వరుసగా మనం ఈ రోజు చెప్పుకుంటున్నాము. ఇది భావ్యమా! కాదా! మీరే యోచించండి.

**57. నక్షత్రము :–** "క్షత్ర" అనగా నాశనం అని అర్థం. అదేవిధంగా నక్షత్రం అనగా నాశనం కానిది అని అర్థం. ఈ ప్రపంచంలో ప్రతీదీ నశించేదే కానీ నశించనిది ఒక్కటి ఉంది. అదే దేవుడు. అందుకే దేవునికి నక్షత్రుడు అని బిరుదు ఇవ్వవచ్చును. పూర్వం నక్షత్రమును 'నఛత్రము' అని కూడా అనేవారు. ఛత్రము అనగా గొడుగు అని అర్థం. గొడుగులాంటి ఏ ఆసరా లేకుండా, అవసరమే లేకుండా, ఎవరి ఆధీనంలో లేకుండా ఉండేది నఛత్రము, నఛత్రుడు అని దేవున్ని సంబోధించి రాత్రి, పగలు అని నిర్ధిష్టత లేకుండా ఆకాశంలో ఎప్పుడూ ఉండేదాన్ని దేవునికి నమూనాగా నక్షత్రము అన్నారు. కనుక నక్షత్రమును దేవుడు లేదా పరమాత్మకు గుర్తుగా ఉంచారు. పూర్వం ఈ విషయము తెలిసినవారై పెళ్ళిలో నక్షత్ర దర్శనం పెట్టారు. చాలా దేశముల జెండాలలో నక్షత్రము గుర్తులు పెట్టారు. గమనించగలరు.

**58. సమాధి :–** పూర్వం ఈ పేరులో 'ది' కి పొక్కిలి గుర్తు ఉండకుండా సమాదిగా ఉండేది. దీనర్థం ఆది నుండి సమంగా ఉండేది అని అర్థము. సమ+ఆది=సమాది. సృష్ఠి ఆది నుండి ఎన్ని జన్మలు మనం ఎత్తినా, ప్రతీ జన్మలోను జీవుడైన మనకు శరీరంలో చైతన్యంగా ఉండే ఆత్మ సమంగా శరీరమంతా వ్యాపించి మొదటి జన్మనుండి ఉన్నదని 'సమాది' అన్నారు.

కానీ అది ఈ రోజు గోరీలను, గుంతలో పెట్టిన శవం యొక్క ప్రదేశాన్ని సమాధి అంటున్నారు. ఇది భావ్యమేనా!

**59. శ్రీమతము-శ్రీమంతం :-** 'మతి' అనగ ఎరుక లేక జ్ఞానము అనవచ్చును. శ్రీమతి అనగా దైవజ్ఞానము కలదని అర్థము. భగవద్గీత ఆత్మసంయమయోగములో దైవమార్గములో యోగమాచరిస్తున్నవారు చనిపోతే తర్వాత జన్మ ఎట్లుండునని అర్జునుడు అడుగగా శ్రీమతుల ఇండ్లలో పుట్టుదురని **"శ్రీమతాంగేహే యోగభ్రష్టోభి జాయతే"** అని శ్రీ కృష్ణుడు చెప్పాడు. శుభకరమైన దైవజ్ఞానము కలవారి ఇండ్లలో పుట్టుదురని చెప్పడములో విశేషత కలదు. గర్భము ధరించిన స్త్రీని నీవు శ్రీమతివి, నీవు దైవజ్ఞానము కలదానివి, నీ గర్భము నుండి పుట్టు బిడ్డ కూడా జ్ఞానవంతుడు లేదా జ్ఞానవంతురాలు కావలెనని, యోగభ్రష్టుడు నీ గర్భమున జన్మించి మోక్షము పొందును అని చెప్పి చేసే కార్యక్రమమే "శీమతము". అది ఇప్పుడు శ్రీమంతం, సీమంతంగా మారి అర్థహీనమై వెక్కిరిస్తున్నా మనం పట్టించుకోకపోవటం అజ్ఞానం కాక మరేమనాలి!

**60. బుగ్గబొట్టు-జిష్టిబొట్టు :-** పెళ్ళికార్యములో పెళ్ళికూతురు పెళ్ళికొడుకుల ముఖము యొక్క బుగ్గమీద నల్లని చుక్కబొట్టును పెట్టు చుందురు. దానివివరము తెలియకుండినప్పటికీ అలా పెట్టడం అలవాటై పోయింది. బుగ్గమీద బొట్టును ఈ కాలంలో జిష్టిబొట్టు అని అంటూ వధూవరులకు దృష్టి తగలదని కూడా చెప్పుచుందురు. కానీ అసలు దానికి అర్థం శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారు ఏమి చెప్పారంటే, "శరీరము ప్రకృతి సంబంధమే అయినప్పటికీ శరీరములో పరమాత్మ, ఆత్మ,

జీవాత్మ ముగ్గురున్నారు. పరమాత్మ విశాలమైనవాడే అయిననూ శరీరములో కూడా ఉన్నాడు. కావున **"మత్‌స్థాని సర్వభూతాని"** అని భగవద్గీతలో రాజవిద్యా రాజగుహ్య యోగము నాల్గవ శ్లోకంలో చెప్పాడు. "మత్" అనగా నా యొక్క అని "స్థాని" అనగా స్థానము అని అర్థం. ఈ విషయం మనిషి గ్రహించునట్లు పుట్టుకతోనే "మత్‌స్థా" ను ఉంచాడు. శరీరము మీద నల్లని మత్‌స్థాను పుట్టినప్పుడే చూడవచ్చును. దానినే "పుట్టుమత్స" అని అనుట జరుగుచున్నది. దేవుని ఉనికిని తెలియజేయునిమిత్తం పెళ్ళికొడుకుకు కుడిప్రక్క బుగ్గమీద, పెళ్ళికూతురుకు ఎడమ ప్రక్క బుగ్గమీద నల్లని చుక్కను ఉంచారు". మరి దీని వివరము ఇంతవరకు తెలియదు కదా! ఇప్పుడు మనం తెలుసుకున్న ఈ అరవై పదములలో ఎంతో జ్ఞానము ఉంది, "వాస్తవమే కదా!" అని అనిపిస్తున్నది కదూ. మన తెలుగు భాష పదములలో ఇంత దైవజ్ఞానం అమరి ఉన్నదా అని మీకు (మనకి) ఆనందం కలుగుచున్నది కదూ! అదేనండీ మన తెలుగు భాషా ప్రాముఖ్యత. మరిప్పుడు చెప్పండి, శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారు తెలియజేసిన ఈ అరవై పదములలోనే ఇంత జ్ఞానం ఉందంటే, ఇటువంటి పదములు ఇంకా 200 పైగా గలవంటే, వాటన్నింటినీ తెలుసుకోవాలని కుతూహలం కలుగుతున్నది కదూ! శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారు **ఆత్మజ్ఞానానికి దగ్గరగా ఉన్న భాష తెలుగు భాష** అనుటకు కారణం అవగతమయింది అనుకుంటాను. మీకు ఈ అరవై పదాలు పరిచయం చేయటం నాకు చాలా ఆనందంగా ఉంది. ఎందుకంటే ఈ విధంగా వీటికి వాస్తవ అర్థాలున్నట్లు నేను చదివిన ఏ పాఠ్యపుస్తకాలలో గానీ, ఏ తెలుగు భాషా గ్రంథాలలో గానీ, ఎక్కడా తారసపడలేదు. బహుశా మీకు కూడా అట్లాగే అనిపిస్తున్నదనుకుంటాను. శ్రీ ఆచార్యప్రబోధానంద యోగీశ్వరుల వారు

ఇప్పటికి 80 గ్రంథములు అచ్చమైన, సరళమైన తెలుగు భాషలో రచించారు. ఒక గ్రంథంలో ఆయన తెలియజేసిన కొత్తవిషయాలు మరియొక గ్రంథములో చెప్పరు. ఈ విధంగా ఆయన కలము నుండి జాలువారిన 80 గ్రంథములలో ఇప్పటికి ఈ ప్రపంచానికి ఎవ్వరికీ తెలియని క్రొత్త విషయాలను ఆయన రచించారు. ఆయన వ్రాసిన గ్రంథాలలో ఎక్కడా లేనివి, ఎప్పుడూ విననవి విషయాలు ఉండడం మనకు ఆశ్చర్యాన్ని కలుగజేస్తుంది. అయితే ఆయన ఈ విషయాలను ఎట్లా చెప్తున్నారని మీకు ప్రశ్న రావచ్చును. నాకు కూడా ఆయన గ్రంథాలలో కొన్నింటిని చదవక ముందు అట్లాగే అనిపించేది కానీ ఆయనచే వ్రాయబడిన **"త్రైతసిద్ధాంత భగవద్గీత", "ద్రావిడ బ్రాహ్మణ", "దయ్యాల-భూతాల యదార్థ సంఘటనలు", "తీర్పు", "దేవాలయ రహస్యములు", "హేతువాద ప్రశ్నలు-సత్యవాద జవాబులు"** మొదలగు గ్రంథములు చదివిన తర్వాత ఆయనెవరో నాకు అర్థమయింది. నాకే కాదు ఆయన గ్రంథములు చదివిన ఇప్పటికి సుమారు 20 లక్షల మంది పాఠకులకూ తెలిసింది. కానీ ఆయనెవరో నేను చెప్తే, మీరు ఇంకా ఆయన వ్రాసిన గ్రంథాలన్నీ పూర్తిగా చదవలేదు కనుక (క్రొత్త పాఠకుల కొరకు చెప్తున్న మాటలివి) అతిశయోక్తిగా, అనిపిస్తుంది. ఆయనెవరో ఆయన ప్రణాళిక ఏమిటో మీరు ఆ గ్రంథములను చదివి తెలుసుకొనగలరు. మీకు ఆ ఆసక్తి కలగాలని శ్రీకృష్ణున్ని ప్రార్థిస్తున్నాను.

ఈ రోజు ఈ ప్రపంచమంతా తీవ్రమైన అజ్ఞానంలో ఉంది. నాగరికత అనే పేరుతో తెచ్చిన మార్పులు మానవున్ని సుఖంగా ఉంచు తున్నాయేమో గానీ ఆనందంగా మాత్రం ఉంచటం లేదు. విజ్ఞాన అన్వేషణలో వస్తున్న మార్పులను మనిషి మంచిగా ఉపయోగించుకునేది చాలా తక్కువ. వినాశనానికే ఆ విజ్ఞానం ఉపయోగపడటం మనము చూస్తూనే ఉన్నాము.

మానవతా విలువలను ఎన్ని వ్యక్తిత్వ గ్రంథాలు, వ్యక్తిత్వ వికాసకులు ఎందరున్నా ప్రక్క ద్రోవ పట్టిన మనుషులను తీర్చిదిద్దలేక పోతున్నాయి. మీరు వెంటనే దీనికి అంగీకరించకపోయినా కొంత ఆలోచిస్తే మీకు ఈ ప్రపంచములో మరుగున పడుతున్న మానవతా విలువలు, దేవున్ని కూడా లాభాపేక్షలో ఒక వస్తువుగానే వినియోగిస్తున్న వైనం, భయం తప్ప భక్తి లేని మనుషులు కొందరు, భక్తి ఉన్నా నిరాకారుడైన పరమాత్మ మీద చూపించక ఆయన సృష్ఠించిన దేవతల మీదే భక్తి ఎక్కువగా చూపించే వారు కొందరు, నాకు ఈ కోరిక నీవు నెరవేర్చకపోతే రాజకీయ నాయకులు పార్టీలు మార్చేసినట్లు ఆ దేవతను మార్చేసే భక్తవరేణ్యులు కొందరు, కలగూర గంపలాగ అందరూ దేవతలను ఒకే గాటికి కట్టేసినట్లు స్వలాభం కోసం, ఢాంబికం కోసం పూజలు సలిపేవారు కొందరు. అసలు దేవుడే లేడని వాదించే ప్రబుద్ధులు కొందరు. ఇదంతా చూసి దేవుని మీద భక్తికంటే మతము మీద భక్తి ఎక్కువై మతమార్పిడిలు చేసే అజ్ఞానులు కొందరు. మాదంతా ఇంకో లోకం అంటూ ప్రతీ దాన్ని ఖండించటమే మా పని అనే కుహనా హేతువాదులు కొందరు. ఇంకా చెప్పుకుంటే పోతే పది పేజీలైనా సరిపోదు. ఇటువంటి సమయంలో “ధర్మములను, అధర్మములను వేరు చేసి చెప్పే సమయం ఆసన్నమైంది” అని అనిపిస్తున్నది.

ఇప్పుడు చెయ్యాల్సిందిల్లా ప్రజలకు ముందు ఒక ఔషధమును కనిపెట్టి ఇవ్వాలి. దేనికంటే, అజ్ఞానమంతా నశించి కృతయుగపు ప్రజలవలె మార్పు చేసేందుకు. మనము ఇప్పుడు పాఠిస్తున్న పద్ధతులన్నీ నొప్పి నివారణలులాంటివి. నొప్పి ప్రస్తుతానికి తగ్గినట్లు అనిపించినా మరలా నొప్పులు వచ్చుటకు అవకాశముంది. “కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడిపోయినట్లుగా ఉంది” మన అజ్ఞానాన్ని పారద్రోలే

ప్రయత్నాలు. కనుక మనము ఇప్పుడు వాడాల్సిన ఔషధం వ్యాధికారణాన్ని తొలగించేదిగా ఉండాలి. ఆ మందు పేరే 'జ్ఞాన ఔషధం'. ఆ ఔషధం అందరూ కావాలనుకుంటున్నా ఏ వైద్యుని వద్దనూ లేదు. వైద్యులకే వైద్యుడైన గురువు వద్ద తప్ప మరెక్కడా దొరకదు. ఆ ఔషధం మాటల రూపంలో, వ్రాతల రూపంలో ఈ భూమి మీదకు వచ్చింది. ఆ ఔషధం "త్రైత సిద్ధాంత జ్ఞాన ఔషధం". ఆ ఔషధం దొరికే చోటు అనంతపురం జిల్లా, తాడిపత్రి మండలం, చిన్నపొడమల గ్రామం. ఆ ఔషధం మనకు అందుబాటులో వివిధ జిల్లాలలో కూడా ఉంచారు. వారి అడ్రస్‌లు ఈ గ్రంథం మొదటి పేజీలలో చూడగలరు. అదే కాకుండా విజ్ఞానాన్ని మంచిగా ఉపయోగించుకోవాలనే ఉద్దేశ్యంతో కంప్యూటర్‌లో వెబ్‌సైట్‌లో కూడా ఆ ఔషధాలను ఉంచారు. ఆ ఔషధాన్ని రమారమి 80 రకాలుగా తయారు చేశారు. కానీ 80 రకాలలో ఏ ఔషధాన్నైనా తీసుకోవచ్చు. ఎటువంటి సైడ్ ఎఫెక్ట్‌లు ఉండవు అని, అవి వేసుకుని నా అజ్ఞాన రోగాన్ని పోగుట్టుకున్న నేనే కాకుండా దీనిని వాడిన లక్షల రోగులు కూడా సాక్ష్యంగా ఉన్నారు.

అయితే ఆ ఔషధాలను తయారు చేసే శక్తిగా శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారు, కనిపించినా, మీరు ఆయనను వ్యక్తిగా కాకుండా ఇంకా ఆయన ఎటువంటి వారో? ఎవ్వరో? ఎట్లా ఆ ఔషధాలు తయారు చేస్తున్నారో? మరో ముడిసరుకే లేకుండా నేరుగా ఔషధాలను ఎట్లా తయారు చేస్తున్నారో? అనే విషయాలు, సందేహాలు ఆ ఔషధాల్ని తీసుకొనే ముందు వచ్చినా, ఆ ఔషధాన్ని స్వీకరిస్తే ఆయనెవరో అర్థమయిపోతుంది. అప్పుడు మీరు మరొకరికి ఈ ఔషధాన్ని పరిచయం చేయకుండా ఉండలేరని భరోసా ఇస్తున్నాను. ఆ మందులన్నీ (ఔషధాలన్నీ) అచ్చమైన తెలుగు మందులు. "అజ్ఞానమనే రోగం నాకు లేదు" అని నీవు

అనుకుంటే “నీకు ఆ రోగం బాగా ముదిరి పోయింది” అని అర్థము. అటువంటి వారు కాలాన్ని వృథా చేయకుండా వెంటనే ఆ ఔషధాలను వాడాల్సి ఉంది. శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి గ్రంథములు చదవని వారంతా అజ్ఞానులే అని నా అభిప్రాయం. ఇట్లా అంటున్నానని మీరు కోపగించుకోకండి. శాంతంగా ఎందుకీయన ఇట్లా చెప్తున్నాడు అనీ, ఒక్క జ్ఞాన గుళికను వేసుకుని పరీక్షించుకుందాము అనీ ఆయన వ్రాసిన ఒక్క గ్రంథమైనా చదవండి. అప్పుడు నా భావమదనం మీకు అర్థమగును. ఇంతకు మించి నేను మీతో చెప్పలేను. ఇక మీ ఇష్టం... తెలుగు భాష గొప్పతనాన్ని గ్రహించి, దాని ప్రాముఖ్యతను చాటి చెప్తున్న యువకులు కలరు. వారిలాగే మనము కూడా తెలుగు భాష అభ్యున్నతికి పాటుపడదాం. క్రింద ఉన్న న్యూస్‌పేపరులో వచ్చిన సమాచారం చూడండి.

## కమ్మనైన అమ్మ భాష కోసం....

*(సాక్షి, తేది:25.7.2016)*

- **వెబ్‌సైట్, యాప్ రూపొందించిన ముగ్గురు మిత్రులు**
- **తెలుగు అక్షరాలతో కూడిన వస్తువులు వాడేలా చర్యలు**

***విజయవాడ (లబ్బీపేట) :*** పరాయి భాషల మోజులో పడి మాతృభాషను నిర్లక్ష్యం చేస్తున్న ఈ రోజుల్లో తెలుగు భాషాభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్నారు ముగ్గురు మిత్రులు. వీరిలో ఇద్దరు విదేశాల్లో స్థిరపడిన ప్రవాసాంధ్రులు కాగా, మరొకరు వారికి సహాయ సహకారాలు అందిస్తూ హైదరాబాద్‌లో నివసిస్తున్నారు. ఈ బాల్య స్నేహితులు... దేశ విదేశాల్లోని తెలుగువారు తమ పిల్లలు తెలుగుపై పట్టు సాధించేందుకు ఉపయోగపడే ఓ వెబ్‌సైట్‌ను రూపొందించారు. అలాగే తెలుగు కోసం ప్రత్యేకంగా తయారు

చేసిన ఓ యాప్‌ను మాతృభాషా దినోత్సవమైన ఆగష్టు 29న ఆవిష్కరించేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో వీరిలో ఒకరైన రంజిత్ ఆదివారం విజయవాడలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. తెలుగు కోసం తాము తయారు చేసిన వెబ్‌సైట్, యాప్ గురించి వివరించారు.

## బీజం వేసిన ఘటన...

అమెరికాలో ఉన్న రంజిత్, కిరణ్‌లకు ఇద్దరేసి పిల్లలు ఉన్నారు. ఈ చిన్నారులు వారంలో ఒక రోజు రెండు గంటల పాటు తెలుగు తరగతులకు వెళ్ళి వస్తుంటారు. అయితే వారు తెలుగుపై పట్టు సాధించలేకపోతున్నారు. దీనిని రంజిత్, కిరణ్ గుర్తించారు. తమ పిల్లలు మరింత సులభంగా తెలుగు అక్షరాలను గుర్తుపెట్టుకోవడం, నేర్చుకోవడం కోసం ఏదైనా చేయాలని ఆలోచించారు. తెలుగుపై పట్టు సాధించాలంటే తమ చిన్నారులకు ఇంటి వద్ద పునశ్చరణ ఉండాలని భావించారు. ఈ విషయాన్ని హైదరాబాద్‌లోని స్నేహితుడు వెంకట్‌తో పంచుకున్నారు. అలా వీరి ఆలోచన నుంచి పుట్టినవే వెబ్‌సైట్, యాప్, వస్తువులపై తెలుగు అక్షరాల ముద్రణ.

## టీషర్టు, టీ కప్పులపై తెలుగు అక్షరాలు...

మిత్రులు ముగ్గురూ కలిసి ఈ ఏడాది మార్చిలో తెలుగు భాషపై కూలోఫేబెట్స్.కామ్ (coolphabets.com) వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. నిత్యం ఇంట్లో వాడే వస్తువులైన టీ కప్స్, ఐఫోన్ కవర్స్, ఐప్యాడ్స్, బ్యాగ్స్, వాల్ పోస్టర్స్, టీ షర్ట్స్ పై తెలుగు అక్షరాలు వ్రాసి వినియోగించేలా చర్యలు తీసుకున్నారు. దీంతో వీరి పిల్లల్లో క్రమేపీ తెలుగుపై పట్టుపెరిగింది. అలాగే ఇప్పుడు అమెరికాలోని ప్రవాసాంధ్రులు ఎవరి ఇంట్లో చూసినా

తెలుగు అక్షరాలు ముద్రించిన వస్తువులు దర్శనమిస్తున్నాయి. తెలుగు అక్షరాలు రాసిన టీషర్ట్స్‌కు డిమాండ్ ఏర్పడింది.

### ఆగష్టు 29న యాప్ విడుదల :-

తెలుగు భాషకు తాము రూపొందించిన కూల్‌స్లేట్ (coolslate) యాప్‌ను మాతృభాషా దినోత్సవమైన ఆగష్టు 29న ప్రారంభించనున్నట్లు రంజిత్ చెప్పారు. అందులో మూడు దశలు ఉంటాయన్నారు. మొదటి దశలో అక్షరాలు వ్రాయటం, వాటిలో తప్పులుంటే తెలుసుకోవడం. రెండో దశలో తప్పులను ఎత్తి చూపడం, సరైనవి ఎలా రాయాలని సూచించడం. మూడో దశలో అ.. అమ్మ అంటూ అమ్మ బొమ్మతో తెరపై పదాలు కనిపించడం జరుగుతుందని రంజిత్ తెలిపారు. అన్ని కోణాల్లో తెలుగుపై పట్టు పెంచేలా కృషి చేస్తున్నామని రంజిత్ పేర్కొన్నారు.

## చివరి మాట

జ్ఞానులారా! మీరు మొత్తం గ్రంథాన్ని చదివారు కదా! మన తెలుగు భాష యొక్క గొప్పతనాన్ని నాకున్న బుద్ధి పరిధిలో వివరింప ప్రయత్నం చేసితిని. ఈ ప్రయత్నంలో నాకు డా॥ శ్రీ వెలమల సిమ్మన్నగారి రచనలు, అట్లాగే శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి గ్రంథములు సహాయపడినవి. వీటి పూర్తి వివరములు, ఇంకా మన భాష ప్రాముఖ్యతను విస్తారంగా తెలుసుకోవాలంటే డా॥శ్రీ వెలమల సిమ్మన్నగారి రచనలు చూడండి. అట్లాగే శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి 80 గ్రంథములు చదువగలరు.

ఆధ్యాత్మికతయే నేటి పిల్లలకు, మనకూ అవసరము. మన పిల్లలకు ఆంగ్లభాషా విద్యతోపాటు, మన తెలుగు భాషను కూడా చదివేటట్లు చేయవలసిన బాధ్యత మనందరిపైనా ఉంది. ఎందుకంటే కూటికొరకు కోటి విద్యలు గలవని సమాచారం కానీ, మనిషి తద్వారా సుఖదుఃఖాల మిశ్రమమునే పొందగలడు, కానీ పూర్తి సుఖాన్ని పొందలేక పోతున్నాడనేది నగ్న సత్యం. మరి సుఖాన్నే కాకుండా ఆనందాన్ని కూడా పొందాలంటే వాస్తవమైన ఆత్మజ్ఞానం అవసరం, ఆ ఆత్మజ్ఞానం ముసలివారికి కదా! మాకెందుకు? అంటే అప్పుడు నీకు యోగసిద్ధి కలుగక పోగా రోగసిద్ధి కలుగుతుంది. కనుక ఆత్మజ్ఞానము చిన్నపిల్లల స్థాయినుండే అవసరం. ఆ మందునుగానీ వేసేస్తే ఇప్పుడున్న అనైతిక జీవనం, ఒడిదుడుకుల జీవనం, మానవీయత లేని జీవన విధానం అన్నీ తగ్గుతాయి. కానీ ఆ విషయాలన్నీ ఒక్క తెలుగు భాషా పదాలలోనే కలవు. కనుక మన పిల్లలకు మిగతా భాషలను పరిచయం చేస్తూనే మనందరము తెలుగు భాషను నీరసంగా చూడకుండా, దానిని నేర్చి మన పిల్లలకు నేర్పి, మనమందరమూ ఆత్మజ్ఞానులమై తద్వారా మిగతా భాషలకు వాటిని అనువాదం చేసి, మన తెలుగు వెలుగుల జిలుగులను మిగతా దేశ భాషలకు పరిచయం చేసి, విశ్వాన్నే ఆత్మజ్ఞానులుగా మార్చి "విశ్వ భాషలందు తెలుగు మిన్న" అని అనిపించుకుందాం. రండి.. ఈ ప్రయత్నంలో అందరం భాగస్వాములమవుదాం...

ఇట్లు

ఓ భక్త పరమాణువు

**ఆరవెల్లి ధన్వంతరి ఆచార్యులు**


(జీవరసాయన శాస్త్ర ఉపాధ్యాయుడు)

మూలకర్త

త్రైత సిద్ధాంత ఆదికర్త

శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు

# ఇందూ జ్ఞానవేదిక




**ఇందూ జ్ఞానవేదిక** (I.G.V)

**(Estd in 1978 - Regd.No.: 168/2004)**

**చిన్నపొడమల(గ్రా), తాడిపత్రి(మం), అనంతపురం (జిల్లా), ఆంధ్రప్రదేశ్-515411**

e-mail id : info@thraithashakam.org

***www. thraithashakam.org***

మూలకర్త

త్రైత సిద్ధాంత ఆదికర్త

**శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు**

# సువార్త క్రైస్తవ సంఘం

సువార్త క్రైస్తవ సంఘం

కృష్ణ మూసా

సువార్త

జ్ఞానము

ఏసు ఈసా

SUVARTHA KRAISTHAVA SANGHAM

SKS

Regd.No:159/2015

## సువార్త క్రైస్తవ సంఘం (S.K.S)

(Regd.No.: 159/2015)

చిన్నపొడమల(గ్రా), తాడిపత్రి(మం), అనంతపురం(జిల్లా), ఆంధ్రప్రదేశ్-515411

e-mail id : info@suvarthakraisthavasangham.org

*www. suvarthakraisthavasangham.org*

మూలకర్త

త్రైత సిద్ధాంత ఆదికర్త

శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు

# ఖుదా ఇస్లామిక్ స్పిరిచ్యువల్ సొసైటీ

KHUDA ISLAMIC SPIRITUAL SOCIETY

K.I.S.S

**ఖుదా ఇస్లామిక్ స్పిరిచ్యువల్ సొసైటీ (K.I.S.S)**

(Regd.No.: 459/2011)

చిన్నపొడమల(గ్రా), తాడిపత్రి(మం), అనంతపురం (జిల్లా), ఆంధ్రప్రదేశ్-515411

e-mail id : info@khudaislamicspiritualsociety.org

*www. khudaislamicspiritualsociety.org*

1) నాలుగు అధర్మములు పది శాతము మనుషులలో ఉండగా,
ఒక్క మతమను అధర్మము 99 శాతము గలదు.

2) యజ్ఞ, దాన, వేద,తపస్సులు నాల్గుకాగా, ఐదవ అధర్మము మతము.

3) దైవ మార్గమునకు పెద్ద ఆటంకము మతము.

4) అన్ని అధర్మములను మించినది మతమను అధర్మము.

5) ప్రపంచ మార్గములో మతము ఉంటే
దైవ మార్గములో హతమై పోతావు.

6) కలియుగములో క్రొత్తగా పుట్టుకొచ్చిన  ఐదవ అధర్మమే మతము.

మతాలు నిషేధము, నిషిద్ధము. కులాలు అహేతుకము, అశాస్త్రీయము.

భగవద్గీత, బైబిలు, ఖురాన్ మూడు ఒకే దైవగ్రంథములోని భాగములే.

మీ మనోభావము కులమతాలకు అతీతమైతే వెంటనే "ప్రబోధ సేవాసమితి" లో

సభ్యులుగా చేరండి. దేవుడు మిమ్ములను జ్ఞానులుగా చేయాలని కోరుతున్న...

--- త్రిమత ఏకైక గురువు, త్రైత సిద్ధాంత ఆదికర్త

శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు

ఫోన్ : 09948947630, 09491040963, 09440556968

# విశ్వ భాషలందు తెలుగు మిన్న

## యోగీశ్వరుల వారి సంచలనాత్మక త్రిమత ఆధ్యాత్మిక రచనలు




ప్రచురించిన వారు : రావణబ్రహ్మ ద్రావిడ బ్రాహ్మణ సంఘం
(Regd.No. 309/2015)